స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 88 | హైదరాబాద్ | మంగళవారం | 3 - 4 - 1962 | 4 పేజీలు 7 నయాపైసలు

101659

ఢిల్లీకి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ ఎ.సిల ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 2: రాష్ట్రకుళ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షుడునగు శ్రీ సంజీవరెడ్డి కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొనేందుకు నేటి సాయంత్రం విమానంలో ఢిల్లీ వెళ్ళారు; వెళ్ళేముందాయన గవర్నరును కలిసిమాట్లాడారు. అదే విమానములో రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి కూడా వెళ్ళారు. విద్యుచ్ఛక్తి సప్లయి 20శాతం కోతకాలం పాడిగింపబడకుండా ఉండాలంటే అత్యలోహాల విద్యుదుత్పత్తికి అనువుగా హైదరాబాద్ విశాఖపట్నాలలో కొండేపి ధర్మల్ ప్లాంట్లను ఏర్పరచేందుకై విదేశీద్రవ్య సంపాదనకు తాను వెళ్తున్నట్లు శ్రీ ఎ. సి. చెప్పారు. ఇరువురూ 7 వ తేదీన తిరిగి వస్తారు.

ఉదక మండలంలో ఏప్రిల్ 16 నుండి గుల్జారి కమిషన్ తుది సంప్రదింపులు

హైదరాబాద్, ఏప్రిల్ 2: గుల్జారి కమిషన్ వారు నదీజలాల వివాదాన్ని గురించిన దర్యాప్తు ఆఖరు సంప్రదింపులు ఆరు రాష్ట్రాల ప్రతినిధులతో ఏప్రిల్ 16 నుండి 26 వరకు ఉదకమండలంలో జరుపగలరని తెలుస్తున్నది. ఈ తుది సంప్రదింపులలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సాల ప్రతినిధులు పాల్గొంటారు. అవసరమైతే ఈ సంప్రదింపులు ఈ నెలాఖరువరకూ కూడా సాగవచ్చునట.

జెనీవా చర్చల ప్రతిష్టంభనపట్ల ఇండియా తీవ్ర అసంతృప్తి

"పరిపాలన వ్యవహారాలు-నిపుణులకోసం మనం పైదొలుగుదామా" అను విషయంపై ఇంగ్లండులోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి మాజీ ప్రిన్సిపాల్, ఆక్స్‌ఫర్డు బ్రిస్టోల్ కాలేజి ప్రిన్సిపాల్ అగు సర్ నిథోల్ ఫ్రెడరిక్ హోల్ సెక్రటేరియట్ కమిటీ రూంలో మార్చి 31 న ఉపన్యసించారు.

ఎవరికి వారు భీషించుకు పోతున్నారని శ్రీ దేశాయి

రష్యా కలసిరావడంలేదని అమెరికా, అమెరికా కిది రాజకీయ సమస్యఅని రష్యా ఆరోపణలు

జెనీవా, ఏప్రిల్ 2

జెనీవాలో సాగుతున్న 17 రాజ్యాల నిరాయుధీకరణ చర్చల్లో అమెరికా, బ్రిటన్, రష్యాల మధ్య అసలు సంప్రదింపులే జరుగకుండా మూడుదేశాలూ భీష్మించుకొని కూర్చున్న ప్రతిష్టంభన వాతావరణముపట్ల భారత ప్రతినిధివర్గం నేడు అసంతృప్తి వెల్లడించింది.

నేడు జెనీవా ప్లీనరీ సమావేశంలో భారత ప్రతినిధివర్గ ప్రముఖుడు శ్రీ ఎం. సి. దేశాయి తన అసంతృప్తిని వెల్లడిస్తూ "ఒక పక్షంవారు జాతీయ పర్యవేక్షణతోపాటు కొంత, మరో పక్షంవారు అంతర్జాతీయ పర్యవేక్షణ నుండి కొంత తొలగింపు ప్రకటించాల్సి ఉండగా ఎవరూ కిమన్నాస్తిగా ఉన్నారు" అన్నారు.

అమెరికా ప్రతినిధి ఆర్థర్ డీన్ ప్రసంగిస్తూగతంలో రష్యా 10 మెగా టన్నుల బాంబును ప్రయోగించి ఉందని అమెరికా భద్రతకు గ్యారంటీ ఉండే పరతుపై వెనకటి రష్యా ప్రయోగాలన్నింటిని విస్మరించడంతో పాటు అమెరికా తన ప్రయోగాల్ని కూడా మానుకుంటుందని అన్నాడు.

అణ్వస్త్ర నిషేధ ఒప్పందం అమలును గురించి అంతర్జాతీయ పర్యవేక్షణ ఉండాలన్న విషయంమీద ప్రతిష్టంభనకు గురైన నిరాయుధీకరణ సమస్యపై జెనీవా సమావేశం నేడు ప్రథమంగా సంపూర్ణస్థాయి చర్చలు ప్రారంభించింది. స్వయం ధృఢమైన నిర్ణయాన్ని వదులుకొని రష్యా యిటీవలగా 40 పైగా అణ్వస్త్రాలుప్రయోగించిఉంటే అమెరికా ఇప్పుడు అంతర్జాతీయ పర్యవేక్షణ లేకుండా కేవలము శాంతి మీద జరిగే ఒప్పందానికి స్వేచ్ఛ ప్రపంచ భద్రతమవదిలి ఉరుకోజాలదని ఆర్థర్ డీన్ అన్నాడు. అణ్వస్త్ర నిషేధ ఒప్పందం అమలు పర్యవేక్షణకు ఉద్దేశిస్తూ నియమింపబడే సంఘంలో పాశ్చాత్య రాజ్యాలకు కమ్యూనిస్టు రాజ్యాలకు సమాన ప్రాతినిధ్య నివ్వడమేకాకతటస్థరాజ్యాలమండిముగ్గురు ప్రతినిధుల్ని చేర్చుకోదానికిమాచిస్తూ ఇటీవలగా అమెరికా, బ్రిటన్‌లు ప్రతిపాదించాయి. ఈ పర్యవేక్షణసంఘం అడ్మినిస్ట్రేటర్ నియామకంపైనఒప్పందంలో మార్పులపట్ల రష్యాకు వీటో హక్కుకూడా ఇవ్వబడింది. అమెరికా బ్రిటన్‌లలోఏదాదిమీద 40సార్లు పర్యవేక్షణకు రష్యా పూనుకోవచ్చు. ఇకపోతే రష్యాపై 20 సార్లు పర్యవేక్షణదేసే అవకాశం పాశ్చాత్య రాజ్యాలకివ్వాలని కోరబడుతున్నది. పర్యవేక్షణ జరిగే ప్రాంతం ఎప్పుడూ సోవియట్ రష్యా భూభాగంలో 2 వేల వంతుకు మించదు. ఇన్నివిధాల అమెరికా ఒప్పందానికి అవకాశాలిస్తున్నప్పటికీ రష్యా కలిసి రావడము లేదని డీన్ అన్నాడు.

రష్యా ప్రతినిధి లెవెరిన్ కోరిన్ మాట్లాడుతూ అమెరికా తటస్థ్యత్రు ప్రయోగనిషేధ ఒప్పందం వ్యవహారాన్ని సమావేశ ప్రతిష్టంభనకు విని యోగిస్తున్నట్లారోపించాడు. యీ సమస్య నిజంగా సాంకేతికమైనది కాదనీ రాజకీయమైనదనీ కోరిన్ అన్నాడు.

బిహార్ గవర్నరుగా అయ్యంగార్ నియామకం

మహారాష్ట్రకు డా॥ సుబ్బరాయన్, రాజస్థాన్‌కు డా॥సంపూర్ణానంద్, యు పికి శ్రీ విశ్వనాథదాస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

రెండవలోకసభ మాజీస్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్‌ను డా॥ జాకిర్ హుస్సేన్‌స్థానే బిహార్ గవర్నర్‌గా రాష్ట్రపతి నియమించారు. మహారాష్ట్రకు డా॥ పి. సుబ్బరాయన్, రాజస్థాన్‌కు డా॥ సంపూర్ణానంద్, యు. పి.కి శ్రీ విశ్వనాథదాస్‌లు గవర్నర్లుగా నియమి.పబడ్డారు కూడా.

నేడు రాష్ట్రపతి నల్గురు కొత్త గవర్నర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బిహార్ గవర్నర్ డా॥జాకిర్ హుస్సేన్‌కు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వబడగలదన్న అభిప్రాయం యీమధ్య వెల్లడించబడి ఉంది. ఇప్పుడు జాకిర్ హుస్సేన్ స్థానే మాజీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ బిహార్ గవర్నరుగా నియమింపబడ్డారు.

(8వ కాలము చూడుడు)

(8 వ కాలము తరువాయి)

ఆయన ఛార్జీ తీసుకున్న నాటినుండి నియామకం అమల్లోకి వస్తుంది. ఏప్రిల్ 16 నుండి మరి ముగ్గురు గవర్నర్లు మారుతున్నారు. వారు: మహారాష్ట్రకు శ్రీ శ్రీ ప్రకాశా బదులు కేంద్రమంత్రి డా॥ పి. సుబ్బరాయన్, రాజస్థాన్‌కు గురుముఖ నిహాల్ సింగ్ స్థానే యు పి. మాజీ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్, యు పికి డా॥ రామకృష్ణరావు స్థానే శ్రీ విశ్వనాథదాస్. పశ్చిమ బెంగాల్ గవర్నరుగా కుమారి పద్మజా నాయుడు, మైసూర్ గవర్నరుగా జయచామరాజఒడయర్లు కొనసాగించవలసిందిగా కూడా రాష్ట్రపతి ఉత్తర్వులేశారు.

అంతర్జాతీయఎయిడ్ ఏజన్సీల సమావేశం

శ్రీ డి.పి. కర్మార్కర్‌చే ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

అంతర్జాతీయ ఎయిడు ఏజన్సీల సమావేశము నేడిక్కడ ఆరోగ్యమంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ చే ప్రారంభించబడింది.

పరిధాని శ్రీ నెహ్రూ సమావేశాన్ని ప్రారంభించాల్సి ఉండివదికాని వారు అస్వస్థతకు గురిఅయినందున శ్రీ కర్మార్కర్ ద్వారా సమావేశం విజయవంతంగా ముగియాలని కాంక్షిస్తూ సందేశం పంపారు.

భారతదేశము గొప్ప ఆరోగ్య పథకాలకు తమ సహాయాన్ని పదిరెట్లుగా అభివృద్ధి పరచుటకు వీలుండో ఈసమావేశం పరిశీలిస్తుంది.

కేంద్ర ఆరోగ్యమంత్రిత్వము సమావేశాన్ని ఏర్పాటుచేసింది. శ్రీ కర్మార్కర్ ప్రారంభోపన్యాసమిస్తూ అంతర్జాతీయ సంస్థలు, ఏజన్సీల ద్వారా సహాయం అన్ని ముఖ్య ఆరోగ్యరంగాలకు లభిస్తూనే ఉన్నదని అన్నారు. మందివిడి సరఫరా, క్షయ నిరోధం, పోస్టుగ్రాడ్యుయేట్ ఉపాధ్యాయుల శిక్షణ, కానిశేషన్‌కు ఇంకా అదనపు సహాయం లభించాలని ఆరోగ్యమంత్రి మాట్లాడారు.

క్షయరోగ కేంద్రాల ఏర్పాటునకు స్నేహదేశాలు, జాతీయ,అంతర్జాతీయ ఏజన్సీలు చేసిన సహాయాల వలన ఈ రోగం 10-15 సంవత్సరాలలో అరికట్టబడవచ్చునను నమ్మకం కలిగిందని అన్నారు.

1956 లో పచ్చకామెర్ల రోగనిరోధక పైలెట్ ప్రాజెక్టు అశాజనకమైన ఫలితాలు నిచ్చిందని అందువలన అరు రాష్ట్రాలలో ఉద్యమం ప్రారంభించబడిందని మంత్రి చెప్పారు.

మలేరియా, ఇతర అంటువ్యాధుల నిరోధ విషయంలో తగు అభివృద్ధి సాధించబడింది. కాని కానిశేషన్ విషయంలో ఆర్థిక, యితర సౌకర్యాలు కావలసినన్ని లేనందున యిబ్బంది ఉన్నదని శ్రీ కర్మార్కర్ చెప్పారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ, సాంకేతిక సహకార మిషన్ (అమెరికా), ఫోర్డు ఫౌండేషన్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ పాల్గొంటున్నాయి

ఆగ్నేయాసియా ప్రాంతీయ డైరెక్టర్ డా॥ సి.మణి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్యసంస్థ మూడవప్రణాళిక పథకాలకు తగు సహాయాలను లభింపజేస్తుందని అన్నారు.

జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమములకు 1958-64 మంది 1960-61 వరకు రు. 67 కోట్లు ఖర్చు కాగా అమెరికా టెక్నికల్ సహకార మిషన్ రు. 80 కోట్ల వరకు యిచ్చిందని, మూడవ ప్రణాళిక కాలంలో ఈ పథకానికి దాదాపు 55కోట్లుఖర్చు కాగలదని డా॥ కర్మార్కర్ అన్నారు

బోధన్ ఉప ఎన్నికకు 10 మంది నామినేషన్లు

హైదరాబాదు, ఏప్రిల్ 2

బోధన్ ఉపఎన్నికకై నేడు 10 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు. నేడు నామినేషన్లకు గడువు దినము. నామినేషన్లు దాఖలు చేసినవారు వీరు:

శ్రీయుతులు కె. వి. రెడ్డి (కాం). వెంకటకృష్ణారావు (స్వ), రాములు. రాఘవులు. ఎం. కేశవరావు, కిషన్, నరసింహారావు, అబ్దుల్ జబ్బార్, నారాయణ, ఎ. కోటిస్వామి (ఇం).

ఏప్రిల్ 4న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణలకు ఏప్రిల్ 7 గడువు దినము. ఏప్రిల్ 28న ఎన్నికలు జరుగుతాయి.

283 మంది కొత్తవారితో మూడవ లోకసభ అవతరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

వివిధ పార్లమెంటరీ నియోజకవర్గాలనుంచి ఎన్నికైన సభ్యుల పేర్లను ఎలక్షన్ కమిషను యీవాళ ప్రకటించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం (1951) లో 78 వ సెక్షను ప్రకారం కొత్త మూడవ లోక్ సభను నిర్మిస్తూ ఎలక్షను కమిషను ఒక ప్రకటన జారీచేయవలసి వుంది.

మూడవ లోకసభ ఏప్రిల్ 16 వ తేదీ ఉదయం సమావేశం కాగలదని కూడా నేడు ప్రకటించబడింది. ఈ కొత్త లోక్‌సభ (మూడవది)లో వెగ్గినట్లు ప్రకటించబడిన 489 మందిలోనూ 288 మంది కొత్తసభ్యులు. లోక్ సభకు ఎన్నికైన 356 మంది కాంగ్రెసు సభ్యులలోనూ 182 మంది కొత్త సభ్యులు. ఇతర పార్టీల సభ్యులలో కొత్తసభ్యులసంఖ్యా వివరాలిచ్చారు:

పార్టీ పేరు	కొత్త సభ్యులు	మొత్తం సభ్యులు
కమ్యూనిస్టు	18	29
జనసంఘం	12	14
ప్రజాసోషలిస్టుపార్టీ	6	12
సోషలిస్టులు	5	6

తక్కిన సభ్యులు 60 మంది లో స్వతంత్రపార్టీసభ్యులు 18మంది, ద్రవిడ మున్నేత్ర కజగం సభ్యులు 7 మంది, అకాలీ దళ సభ్యులు ముగ్గురు, స్వతంత్రులూ, తదితరులు 32 మంది వున్నారు.

లోకసభలో మొత్తము సభ్యుల సంఖ్య 507. వాటిలో 494 స్థానాలు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా భర్తీ చేయబడతాయి. జమ్మూ-కాశ్మీరు శాసనసభ ఆరుగురు సభ్యులను ఎన్నుకుంటుంది వారిని రాష్ట్రపతి లాంఛనముగా లోకసభకు నియమిస్తారు. ఇద్దరు ఆంగ్లో ఇండియన్లనూ, అండమాన్, నికోబార్ దీవులూ, లక్కదీవులూ, మినికాయ్, అమినీదీవులూ, దాద్రానగర్ హవేలి. ఈశాన్యసరిహద్దు ప్రాంతము, నాగా కొండలూ. ట్యూన్‌సాంగ్ ప్రాంతాల నుంచి తలాఒక్కరు చొప్పున అయిదుగురినీ రాష్ట్రపతి నియమిస్తారు.

అరబ్ రిపబ్లిక్‌లో సిరియా పునః ప్రవేశం

సిరియా సైనికాధికారులు వాంఛిస్తున్నట్లు డమాస్కస్ రేడియో ప్రకటన

బేరుట్, ఏప్రిల్ 2

సిరియా ఈజిప్టులో తిరిగి సంలీనం కావాలని సిరియా సైనికాధికారులు వాంఛిస్తున్నట్లు నేడు ప్రకటించబడింది. ఈ రోజు ఉదయం డమాస్కస్ రేడియో యీ విషయాన్ని ప్రసారం చేసింది.

సిరియా ఈజిప్టులో చేరిపోవాలని వాంఛించు సైనికాధికారులు అలెప్పోలో అధికారాన్ని హస్తగతం చేసుకున్నారని అంతకుముందు అలెప్పో రేడియో ప్రకటించింది.

గత సెప్టెంబర్‌లో సైనిక తిరుగుబాటు జరిగినతర్వాత సిరియా అరబ్ రిపబ్లికునుండి విడివడింది. గత డిసెంబర్‌లో యెమ్నుకోలుడిన రాజ్యాంగ నిర్మాణసభను రద్దుపరచి ప్రజా ప్రభుత్వాన్ని పదవినుండి తొలగించి గత వారం డమాస్కస్‌లో సైన్యం తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకున్నది.

ఉత్తమ, తూర్పు సిరియాలందు అత్యవసరపరిస్థితి యేర్పడిందని, ఉత్తర తూర్పు, తీరప్రాంత, మధ్య, దక్షిణ సిరియా సైనికాధికారులు అరబ్ రిపబ్లికులో తిరిగిచేరు ఉద్యమంపట్ల సుముఖంగా నున్నారని గూడ అలెప్పో రేడియో ప్రసారం చేసింది.

హిందుమహాసముద్ర గర్భ పరిశోధనలు

అమెరికన్ నౌక యు.ఎస్.ఎస్. విలియమ్స్‌బర్గు పాల్గొంటుందని కెన్నడీ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 2

హిందూ మహాసముద్రంలో అంతర్జాతీయంగా జరుగుతున్న పరిశోధనలలో మాజీ అమెరికా ప్రెసిడెంట్లు ఉపయోగించిన యాట్క్ (నౌక) యు.ఎస్.ఎస్. విలియమ్స్‌బర్గు పాల్గొంటుందని ప్రెసిడెంటు కెన్నడీ ప్రకటించారు.

సముద్రజలంలో గల ప్రాణికోటి భౌతిక రసాయనిక గుణగణాదులు' సముద్రం వాతావరణం మధ్యగల అవధి, ఉపరి వాతావరణాల సహాయంతో పూర్తి పరిశోధనలను అంతర్జాతీయబృందం జరుపుతుంది. సాగర గర్భశాస్త్ర పరిశోధనలకు సంబంధించిన (టపియానో గ్రాఫిక్) పటాలు అప్పుడే కృషి ప్రారంభించినవి. 1963-64 వాటికి ఈ కృషి పరాకాష్ఠ నందుకుంటుందని అనుకుంటున్నారు.

ప్రస్తుతం రిజర్వులో ఉన్న విలియమ్స్‌బర్గు నౌకలో ముఖ్యంగా తీర రామల పరిశోధనలు జరిపేటందుకు వసతి కల్పే శాస్త్రీయ పరికరాలను ఏర్పాటుచేస్తారు.

సాగర శాస్త్రం గురించి ప్రెసిడెంటు కెనెడీ ఒక ఏడాదికి పూర్వం కాంగ్రెసుకు ఇచ్చిన ప్రత్యేక సందేశంలో హిందూ మహాసముద్రంలో జరిగే పరిశోధనలలో అమెరికా కూడా పాల్గొంటుందని పునరుద్ఘాటించారు. భూఉపరితల విస్తీర్ణంలో ఈ సముద్రం 14వ శాతం ఆక్రమించినప్పటికీ, ఇతర మహాసముద్రాలలో కంటే దీనిలో తక్కువ పరిశీలనలు జరిగినవి. ఈ మహాసముద్ర తీరం దేశాలలో ప్రపంచ జనసంఖ్యలో 14 శాతం మంది నివసిస్తున్నారు.

వారిలో చాలమంది బలహీనతతో బాధపడుతున్నారు హిందూ మహాసముద్రంలో ఉండే ఆహారం విషయం మరింత తెలుసుకోగలిగితే, ఆ దేశాలకు వాటి ఆర్థికాభివృద్ధిలో భాగంగా మత్స్య పరిశ్రమలను అభివృద్ధిచేసి, విస్తరింపచేయడానికి దోహదంచేకూరుతుంది.

సింగరేణి గనుల పై రాష్ట్రాధిపత్యం

నిలుపుకోడానికి మంత్రివర్గనిర్ణయం: 3న్నరకోట్ల ఋణానికై కేంద్రానికిఅభ్యర్థన

హైదరాబాదు, ఏప్రిల్ 2

రాష్ట్రప్రభుత్వ నిర్వహణలోఉన్న సింగరేణి బొగ్గు గనుల్ని మరికొంత పెట్టుబడితో విస్తరించినప్పుడు కూడా రాష్ట్రాధిపత్యాన్ని నిలుపుకోడానికి అనుమతించాల్సిందనీ ఆ సందర్భముగా అవసరమయ్యే అదనపు పెట్టుబడిధనాన్ని రాష్ట్రానికి ఋణముగా ఇవ్వాల్సిందనీ కేంద్రాన్ని కోరేందుకు నేడు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ముమపటి రాష్ట్రప్రభుత్వము సింగరేణి గనుల విస్తరణకు అవసరమయ్యే 8కోట్ల ధనాన్ని కేంద్రము పెట్టుబడి పెట్టి నిర్వహణాధికారము కేంద్రానికి దత్తముచేయడానికి అంగీకరించిఉంది- ఇప్పుడా నిర్ణయము మార్చబడింది. ప్రస్తుతము సింగరేణి గనుల వాటా మూలధనము 8కోట్లు 60, 40 శాతం నిష్పత్తిలో 1 8కోట్లు, 1 2కోట్ల పథకము రాష్ట్ర ప్రభుత్వము. కేంద్రములకు చెందిఉన్నాయి. సింగరేణి గనులలో ఉత్పత్తి 8 మిలియను టన్నులనుండి మూడో ప్రణాళికాంతానికి 6.65 మిలియను టన్నులకు పెంచాలని నిర్ణయించడముతో ఇప్పుడు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంప్రకారం రాష్ట్రం 8 6 కోట్లు, కేంద్రం2 4 కోట్లు పెట్టుబడి పెట్టాల్సి వస్తున్నది. కాగా రాష్ట్రం పెట్టబడి ధనం 3.6 కోట్లు కేంద్రంనుండి ఋణంగా పొందడానికి రాష్ట్రప్రభుత్వం అభ్యర్థించనిశ్చయించింది.

దాదాపు 2.60కోట్ల ధనం మేరకయీ దిగువ కంపెనీలకు ఏప్రిల్ నుండి పూర్తిస్థాయిగా నిలుపడానికి కూడా నేటి సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది:

తీరాల నేత మిల్లు (10 లక్షలు) నిజామాబాద్, చిత్తూరు, ఆయుర్వేద వలస,పాలకొల్లు,చోడవరం సహకార చక్కెరఫ్యాక్టరీలు(15లక్షలచొప్పున)

మజ్లిస్ గొంతెమ్మ కోరికలు

ముస్లింలకుప్రత్యేకపోలీసుకావాలని ఉద్యోగాలలో నాల్గవ భాగం ముస్లింలుండాలని తీర్మానాలు

హైదరాబాదు, ఏప్రిల్ 2.

మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్ ఓవాసి అధ్యక్షతన జరిగిన పార్టీవార్షిక సమావేశంలో గత రాత్రి 12 తీర్మానాలు చేయబడినవి.

భారత దేశం జనాభా 44 కోట్లు. అందు మహమ్మదీయులు 11 కోట్లు కనుక భారత రాష్ట్రపతిగనో, ఉపరాష్ట్రపతిగనో మహమ్మదీయునియెన్నుకోవాలని కొన్ని తీర్మానాల్లో కోరారు. ఆదేరీతి కేంద్రంలోప్రధానిగ లేక ఉపప్రధానిగ, రాష్ట్రాలలో ముఖ్యమంత్రిగ లేక ఉప ముఖ్య మంత్రిగ మహమ్మదీయులుండాలట. అంతే గాదు మంత్రివర్గాల్లో వాళ్లిరువురుముస్లింలుకావాలట వ్యాయస్థానాల్లోగూడ జనాభాప్రతిపత్తిలోముస్లింలకు ఉద్యోగాలుండాలని తీర్మానించారు. గవర్నర్లు, రాయబారులనియమించునపుడుగూడ వాళ్లిరువురు ఒకవంతు మహమ్మదీయులను యెన్నుకోవాలని గూడ తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 80 లక్షల మంది ముస్లింలున్నారని, కనుక హైకోర్టులో 5 మంది ముస్లిం వ్యాయమూర్తులుండాలని; స్థానిక సంస్థ లన్నింటిలోను సమితులు, పరిషత్తులలోను ముస్లింలకు తగుప్రాతినిధ్యముండాలని తీర్మానించారు.

మహమ్మదీయ విద్యార్థులకుఉన్నత విద్యా విషయంలో తగు ప్రోత్సాహం లభించుట లేదని, ఆంధ్రలో ఉర్దూకు సముచిత స్థానం లేదని గూడ తీర్మానాలు చేయబడినవి.

మజ్లిస్ అధ్యక్షుడు యెదట ఉపన్యసించిన ఒక పసెండేండ్ల బాలుడు పుష్పమాలను వేస్తాడు. ఆ బాలుడు యింతవరకు 78 పర్యాయాలు మజ్లిస్ నాయకునికి పూల మాలలు వేశాడట.

.....

శ్రీ సి. నరసింహం

హైదరాబాద్, ఏప్రిల్ 2

ప్లానింగ్ స్థానిక స్వపరిపాలనశాఖల కార్యదర్శిగా అడిషనల్ డెవలప్‌మెంటు కమిషనర్‌గా పనిచేసి ఏప్రిల్ నుండి రిటైరవుతున్న శ్రీసి నరసింహం (ఐ.ఎ.ఎస్.) మరికొంత కాలం ఏడాదిపాటు అవధుల్లో నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

ప్రకటన

మా ప్రొడక్టులకు ప్రిఫర్డ్ స్టాకిస్టులుగా

మెసర్స్ జగదీష్ మెడికల్ హాల్

జవహర్ లాల్ నెహ్రూరోడ్, సిద్దంబర్ బజార్

హైదరాబాద్, (అం. ప్ర). ఫోన్: 4701

నియమించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

వృత్తి, వ్యాపారస్తులందరు తమకు కావలసిన వాటికి పై వారితో సంప్రదించండి.

డైస్ మెడికల్ స్టోర్స్ ప్రయివేట్ లిమిటెడ్

కలకత్తా

[A. A]

శిక్షణ పొందిన మేనేజర్లు పరిశ్రమలకు ప్రాణం

మద్రాసు ఏప్రిల్ 2

ఇండియా కాని పారిశ్రామికాభివృద్ధి యవకాశాలైన ఇండస్ట్రియల్ యమినిస్ట్రేషన్ అధ్యాపకుడైన ఒక అమెరికన్ ఇండస్ట్రియల్ ఇంజనీరు అన్నారు. ఆయన ఈ దేశములో గత రెండు సంవత్సరాలుగా ఆటువంటి వారికి శిక్షణ ఇస్తున్నవారు.

"శిక్షణ పొందిన వారిని ఆయా ఉద్యోగాలకు తీసుకోవలసి వచ్చినప్పుడు పరిశ్రమలలో పెద్దగా ఎక్కువ కలిగి దానికి సేవలను ప్రొడక్టివిటీ పెంచులు చేసిన కృషి కారణము. ఇదంతా ఇండియా పారిశ్రామికాభివృద్ధికి మంచిది. ఎందుకంటే ఈ ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ శిక్షణ పొందిన వారు భవిష్యత్తులో కొత్త కొత్త ప్రయోగాలు చేస్తుంటారు."

త్వరలో ఇండియానుంచి వెళ్ళనున్న శ్రీ ఓ పెహ్న్ మద్రాసుకు, ఏడాది క్రింట తనవద్ద మూడునెలల శిక్షణ పొందిన వారి కార్యనిర్వహణ శక్తిని పరీక్ష చేయడానికి వచ్చారు. ఆయన వారిలో ప్రతి ఒక్కరిని పిలుస్తూ, వారి పైఅధికారులతోకూడా మాట్లాడారు.

తరువాత ఆయన అన్నదిది "శిక్షణ పొందిన వారలో అధిక సంఖ్యాకులు పొందిన అభివృద్ధి వారు చాలా ఆశ్చర్యం కలిగించింది. శిక్షణ పొందిన 20 మందిలో ముగ్గురు మాత్రమే తమ శిక్షణ ఫలితాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారు వీరికిచ్చిన శిక్షణ ప్రభావము మద్రాసు పరిశ్రమలమీద కాగా పనిచేసిందని వారు తోచిన అభిప్రాయం."

శ్రీ ఓ పెహ్న్ ఇటువంటి శిక్షణా తరగతులను బొంబాయి, రాజకోట మధురలలోకూడా నిర్వహించారు. వాటిలో ఒకటి. గత జూన్‌లో సైనిటూల్‌లో కొన్ని కంపెనీల పెద్ద మేనేజర్లకు శిక్షణ ఇవ్వడము.

మద్రాసు, రాజకోట శిక్షణ కేంద్రాలలో ఆయనతోపాటు పాల్గొన్న శ్రీ ఎం ఎస్ వరదన్, శ్రీ వి. కె. ఎస్- మీనన్‌లు ప్రస్తుతము వైరాక్యూస్ యూనివర్సిటీలో ఇండస్ట్రియల్ మేనేజిమెంటు విద్యాభ్యాసము చేస్తున్నారు వీరికి ఆచరువులకు అమెరికా ప్రభుత్వము గ్రాంటు లిచ్చింది

కామన్వెల్తునుండి రొడీషియా సమాఖ్య విడిపోగలదట

స్వాతంత్ర్యానంతరం జరుగగల అవకాశం

సాలిస్‌బరీ, ఏప్రిల్ 2

రొడీషియా సమాఖ్య స్వాతంత్ర్యం పొందినతర్వాత కామన్వెల్తునుండి విడిపోవచ్చునని గత శుక్రవారం చేసిన ప్రకటనగూర్చి వివరించుటకు సర్ రాయ్ వెలెన్‌స్కీ నిరాకరించారు.

కామన్వెల్తు అభివృద్ధి చెందుతున్న ధోరణి నచ్చనందున రొడీషియా సమాఖ్య విడిపోవచ్చు అని లోకెన్ హాల్ ఎన్నికల సమావేశంలో ప్రధాని వెలెన్‌స్కీ అన్నారు.

...—

వాతావరణంలో అణ్వాస్త్ర పరీక్షలు

అమెరికా పరిశీలనలు జరుపుచున్నదట

వాషింగ్టన్, ఏప్రిల్ 2

అణ్వాస్త్ర పరీక్షలను వాతావరణంలో జరుపుటకుగల అవకాశాలను అమెరికా పరిశీలించుచున్నదని రక్షణ శాఖ ప్రధానాధికారి ఒకరు వెల్లడించారు. రష్యా నిరాయుధీకరణ సమస్యపై ఒక అంగీకారానికి రాకున్నా తాము యీ మాసంలో వాతావరణంలో పరీక్షల వారంభించ నున్నట్లు ప్రెసిడెంట్ కెన్నెడీ యిదివరకే ప్రకటించి యున్నారు.

భారత ప్రభుత్వ
అహార, వ్యవసాయ మంత్రాంగము
గుంతకల్ సెంట్రల్ స్టోరేజి డిపో వద్ద 1-8-1962 లేక ప్రభుత్వమువారు నిర్ణయించబడే తరువాతి తేదీ నుండి రెండు సంవత్సరములు ఆహారధాన్యములు పండి, చక్కెర, ఎరువులు మరియు ఇతర వాణిజ్య వస్తువులు, గోనె/ట్వయిన్ బేల్స్ నిర్వహణకు లేబర్/రవాణా కంట్రాక్టర్ల నియామకమునకు రీజనల్ డైరెక్టర్ (ఆహా) సదరన్ రీజన్ "మంగళదాస్" 20, లత్ ఎవెన్యూ, మైలాపూర్-4 వారు 24-4-62 పా॥ 4-0 లోపు సీల్డు టెండర్లు కోరుచున్నారు టెండర్ ఫారం ఖరీదు రు 1/- ఇతర వివరములకు 31-3-62 ఇండియన్ పేపర్ ఆర్నల్ చూడండి.
DA-540(39)/61

నైవ నం: ఫాల్గున బ॥ త్రయోదశి 8-82వత్సరము తె 4.55 పూ॥ శా॥ రా 3.18 ఉ॥ శే॥ వ 8.41 వరకు తె॥ వ 5.20 మంగళ

శ్రీశార్వరి నామ సంవత్సరము 18-1-1884 శకవర్షము 8-4-1962 మంగళవారము

"ఇంద్రియంబులి నాటిటి గిట్టు విషయములకు నొలయక యుండలంగ నిలువరించి తలంపు లుడిగి తేనియం బ్రమదమున నానుభవింపుడృప్తుండవై యుండుపరముగాంతు."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

8 ఏప్రిల్ 1962

మంగళవారము

జాతీయ సమైక్యత-రచయితలు

జాతీయ సమైక్యతా కృషిలో రచయితలు నిర్వహించ వలసిన పాత్ర మిక్కిలి గురుతరమైనది. దేశములోని మరియే యితర వర్గము దేశ సమైక్యతకు సమష్టిగా చేయజాలని కృషిని రచయితలు చేయగలరని చెప్పవచ్చును. వివిధభాషలతో, భిన్న భిన్న ఉపజాతులతోనిండియున్న ఆసేతు హిమాచల విశాల భారతావనిలో భారత జాతీయతను అనాదినుండియు పరిపోషించి, సుదృఢమొనర్చినది రచయితలుతప్ప మరొకరు కారు. జాతీయ సమైక్యతా సమావేశాలు ఊహకు రాని రోజులలో, సమైక్యతా నివాదాలు వినబడని కాలములో అవతరించిన భారత రామాయణాదులు వేల సంవత్సరాలనుండి భారత జాతీయతను, భారతీయ సంస్కృతిని కాపాడుచున్నవి; నేటికిని మన జాతీయ సమైక్యతకు భారత రామాయణాదుల వంటి మహోన్నత రచనలే మూల సూత్రములుగా నున్నవని చెప్పవలయును. అందు వలన జాతీయ సమైక్యతా కృషిలో రచయితల పాత్ర సర్వదా ఆలోచనీయమైన విషయము.

రెండురోజులక్రిందట ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీ యేర్పాటుచేసిన ఒక గోష్ఠిలో జాతీయ సమైక్యతా కృషి-రచయితల పాత్ర అను విషయము మీదనే చర్చ జరుగుట సముచితముగా నున్నది. కేంద్ర సాహిత్య అకాడమీ నిర్వహించిన యీ సమావేశములో భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణగారు ప్రారంభోపన్యాసము గావించినారు. డాక్టర్ రాధాకృష్ణగారు తమ ఉపన్యాసములో వివరించిన విషయాలను జాగ్రత్తగా గమనించ వలసియున్నది. ప్రత్యేకించి రచనారంగములో నున్నవారు. ఉపరాష్ట్రపతి సూచనలను గురించి శ్రద్ధగా ఆలోచించవలసిన అవసరము కలదు.

జాతీయ సమైక్యతకు చీడపురుగులని మనము పరిగణించుచున్న కుల మత భేదాలను, ప్రాంతీయ దురభిమానాలను శ్రీ రాధాకృష్ణగారు తమ తమ ఉపన్యాసములో ప్రస్తావించినారు. జాతీయ విచ్ఛిత్తికి మూల బీజాలయిన యీ పరిభేదాలు కొండలు, గుట్టలలోగాని, చెట్టు, చేమలలోగాని లేవు; మానవులయిన మనలోనే యీ పరిభేదాలు జాండ్రపడుచున్నవి. శ్రీ రాధాకృష్ణ పక్కాణించినట్లు మనము మనలోని యీ విచ్ఛిన్నకర ప్రవృత్తిని అంతమొందించ నంతవరకు కుల, మత విభేదాలు, యితరములైన దురభిమానాలు, విద్వేషాలు, ఈర్ష్యలు సమసిపోజాలవు. మానవుని మనఃప్రవృత్తిని, మానసికావస్థను మార్చగలిగే శక్తి రచయితలకు ఉన్నంతగా మరొకరికి లేదు. ప్రజల ప్రవృత్తిని అధునాతన పరిస్థితులకు అనుగుణముగా మలచుటకు రచయితలు పరిశ్రమించ వలయునని ఉపరాష్ట్రపతి సాహిత్య అకాడమీ సమావేశములో చేసిన సూచన మిక్కిలి సమంజసముగా నున్నది.

గడచిన కొన్ని సంవత్సరాలలో మన దేశములో కుల, మత విభేదాలు చాలా వరకు ప్రాముఖ్యతను కోల్పోయి సన్నగిల్లినవనియే భావించ వచ్చును. అయితే ఒక చిత్రమైన మార్పును మాత్రము మనము గమనించకుండ నుండలేము; కొద్దిరోజుల క్రిందట మన ప్రధాని శ్రీ జవహర్‌లాల్ అభిప్రాయ పడినట్లు యిప్పుడు కుల, మత విభేదాలు సాంఘిక రంగమునుండి రాజకీయ రంగములోనికి అడుగు పెట్టినవి. శ్రీ రాధాకృష్ణ గూడ యిదే అభిప్రాయమును వ్యక్తీకరించినారు. ఇది ఉపేక్షించదగిన పరిణామము యెంత మాత్రము కాదు. ప్రమాదకరమైన యిట్టి పరిణామాలను రూపు మాపుటకు ప్రయత్నించనిచో జాతీయ సమైక్యతకు తీరని ప్రమాదము వాటిల్లగలదు. భాషా విభేదాలను ~~[illegible]~~ గూడా అప్పుడప్పుడు వింటున్నాము. మొదటినుండియు వివిధ భాషలు, భాషా విభేదాలు భారత దేశములో ఉన్నవి. అయితే యెన్నడును యీ భాషాభేదాలు భారత జాతీయతకు భంగముగా పరిణమిల్లలేదు. ఇటీవలి కాలములో రాజకీయావసరాలకు భాషా భేదాలను ముడిపెట్టుట వలన అనర్థాలకు దారి యేర్పడినది. కట్టి తుద్రయత్నాలను రచయితలు యెదుర్కొన వలసియున్నది. అకాడమీల వంటి సంస్థలు యిట్టి కృషినే కొనసాగించు చున్నవి. జాతీయ సమైక్యతా కృషిలో రచయితలు తమ బాధ్యతను విస్మరించ రని గట్టిగా విశ్వసించవచ్చును.

ఓ.ఏ.ఎస్. వశపరచుకున్న 3 సైనిక పోస్టులు

తింగి ఫ్రెంచి సైనికులచే ఆక్రమణ

అల్జియర్స్, ఏప్రిల్ 2

గత గురువారం ఓ. ఏ. ఎస్- వశపరచుకున్న 3 ఫ్రెంచి సైనిక పోస్టులను ఓల్జియర్స్‌లో సమీపాన ప్రాన్సు రక్షణ దళాలు తిరిగి స్వాధీన పరచుకున్నవని నిన్నటివట అధికార రీత్యా తెలిసింది. ఫ్రాన్సు సైన్యమునుండి తొలగి ఓ. ఏ. ఎస్‌లో చేరిన సైనికులను 20 మందిని 5 గురు అధికారులతో సహా అరెస్టుచేశారు.

ఏప్రిల్ 6 న జమ్మూ అంతటా ప్రదర్శనలు

ప్రజా పరిషత్తు పిలుపు

జమ్మూ ఏప్రిల్ 2

నూతన శాసనసభ ఏప్రిల్ 6 న ప్రథమముగా సమావేశమైనప్పుడు జమ్మూ అంతటా ప్రదర్శనలు జరుపవలని ప్రజా పరిషత్తు కేంద్ర కార్యాలయం అన్ని శాఖలకు ఆదేశాలిచ్చింది.

ఈ మధ్య జరిగిన యెన్నికలందు జమ్మూ రాష్ట్రంలో అవకతవకలు జరిగినందుకు నిరసన తెలుపుటకు ప్రదర్శనలుద్దేశించబడినవట. డెమోక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్సు గూడ అట్టిదే కార్యక్రమం యిచ్చింది.

ఇండిపెండెంటు ఎం.ఎల్.ఏ లతో యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్

శ్రీ కె.వి.నారాయణరెడ్డి నాయకత్వాన యేర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 2

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు మొన్నటి యెన్నికల్లో నెగ్గిన ఇండిపెండెంట్లు 27 గురు కలిసి "యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్" పేరుతో ఒక నూతన లెజిస్లేచర్ పార్టీని స్థాపించుకున్నారని నేడు ఉదయం విలేఖరుల సమావేశంలో శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రకటించారు.

1962 మార్చి 80 న శాసన సభ కమిటీగదిలో శ్రీ కె. వి. నారాయణ రెడ్డి ఎం ఎల్. ఏ. ఇండిపెండెంటు అభ్యర్థుల పర్యవసాన్య సమావేశాన్ని యేర్పాటుచేసి నిబంధనావళిరూపొందించారు వాటినుండే నూతన లెజిస్లేచర్ పార్టీ అస్తిత్వంలోకి వచ్చింది

సాంఘిక సమానత్వము, దృఢమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా రాజకీయ స్వాతంత్ర్య స్థాపన, అభివృద్ధిదాయకమైన కార్యక్రమాలను ఏకకాలను సమర్థవంతంగా అమలుపరచుట. నగర మరియు గ్రామీణప్రజల సంక్షేమాభివృద్ధికిగల అవరోధాలనన్నిటినీ రూపుమాపుట నూతన లెజిస్లేచర్ పార్టీ ప్రధాన ధ్యేయాలని శ్రీ నారాయణ రెడ్డి విలేఖరులకు చెప్పారు.

పక్షపాతరహితంగా నిర్భయత్వముతో ఐదియాలజీలకు లొంగకుండా ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేయుటకూహాలంగల రాజకీయ వాయకులను ప్రోత్సహించుటకు ప్రజల్లో ఆసక్తి యుండనుటకు కారణం మొన్నటి యెన్నికలలో పెక్కు మంది ఇండిపెండెంట్లు జయించుటే. కనుకనే డెమోక్రాటిక్ ప్రంటు శాసన సభలో ఒక స్వతంత్ర ప్రతిపక్షంగా నుండుటకు ఉద్దేశించబడిందని ఆయన అన్నారు.

ప్రజాభిప్రాయాన్ని పేర్కొంచి దానికితగు ప్రాముఖ్యము లభించజేయుటకు ప్రజలు, ప్రభుత్వానికి రాజకీయ సమన్వయను వివరించుటకు పరిపాలనావిధానాలపై నిఘా యుంచుటకు శాసనసభలోగాని వెలుపలగాని ప్రకటించబడు ప్రజావసరాలు విమర్శల వల్ల ప్రభుత్వం శ్రద్ధ వహించునట్లు చేయుటకు, పరిపాలనను పొదుపులోను పక్షపాతరహితంగాను నిష్పక్షపాతంగాను సాగించునట్లు చేయుటకు పార్టివర్గవిభేదాలకతీతంగా ప్రజాక్షేమానికై పాలనపాగిస్తూ అర్థికంగా వెనుకబడ్డ వర్గాల సంక్షేమానికి ప్రాముఖ్యత లభించ జేయుటకు పార్టీ ప్రయత్నిస్తుంది.

రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్లనియకుండా నీటి పారుదల, పరిశ్రమలలో రాష్ట్రానికి రావాల్సిన వాటాలను పొందుటకు యు. డి. ఎఫ్. కృషి చేస్తుంది. వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులను పెంచుటకు నూతన పార్టీ దోహదంచేస్తుంది. సహకార సంఘాలను, స్థానికసంస్థలను రాజకీయ పార్టీలకు లొంగుబాటుగా వినియోగించుకోవటంకూడా నూతన పార్టీ జాగ్రత్త వహిస్తుంది.

ఈ గురువ అభ్యర్థులతో నూతనపార్టీ కార్యనిర్వాహకవర్గం యేర్పాటు చేయబడింది.

నాయకుడు: శ్రీ కె. వి. నారాయణరెడ్డి. ఉపనాయకులు: శ్రీ జి. వి. పీతాంబరరావు. సి. కాలిరెడ్డి, కార్యదర్శులు: శ్రీ వాగభూషణరావు. ఇ. బలరామిరెడ్డి. లక్ష్మణరావు. చీఫ్ విప్: శ్రీ ఏ. నారాయణరెడ్డి. కోశాధికారి మరియు సంయుక్త విప్‌ల నియామకం జరుగలేదు. సభ్యులుగా శ్రీయుతులు ఎల్. ఎన్. నిర్మాణరాజు, ధర్మారావు, తిన్న మల్లారెడ్డి, వేమారెడ్డి వెంకటరెడ్డి వి. శేషయ్య యెన్నికయ్యారు, వీరందరూ యేకగ్రీవంగానే యెన్నికయ్యారు.

లెజిస్లేచర్ పార్టీగా గుర్తింపబడుటకు 15సభ్యులు అవసరం యింతవరకు 27 గురు మాత్రమే పార్టీలో చేరారు. అయితే మరో ఐదుగురు యిందు చేరగలరని అప్పుడుసంఖ్య 32 కు పెరుగుతుందని శ్రీ కె. వి. నారాయణరెడ్డి తెలిపారు.

...—

గ్రేట్ రాయల్ సర్కస్ ప్రొప్రయిటర్ మృతి

బొంబాయి, ఏప్రిల్ 2

గ్రేట్ రాయల్ సర్కస్ ప్రొప్రయిటర్ సీతారాంపంత్ వలావల్కర్ గత సాయంత్రము ఇచట హృద్రోగం వల్ల మరణించారు. 53 ఏండ్ల వయస్సుగల వలావల్కర్ సర్కస్ రంగంలోని ఘనుల్లో ఒకరు. 8 ఏండ్ల వయస్సులో సర్కస్‌లోచేరి ఆయన దేశమంతటా విదేశాలలోనూ పర్యటించారు- 1937లో మధ్యస్థ సర్కస్ రాయల్ సర్కస్‌లో భాగస్వామిగా చేరి 1947లో తన భాగస్వామి మరణంతో ప్రస్తుత గ్రేట్ రాయల్ సర్కస్‌ను హస్తగతంచేసికొన్నారు. ఆయనకు భార్య ఆరుగురు పిల్లలున్నారు.

ఉత్తమ గ్రామసేవక్‌గా శ్రీ సయ్యద్ యాసిన్ ఎన్నిక

నల్లగొండ జిల్లాలో

నల్లగొండ, ఏప్రిల్ 2

గ్రామీణస్థాయి కార్యకర్తల పోటీలమధ్య పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో యేర్పాటు చేయబడ్డ బహుమతి నిర్ణేతల సంఘసభ్యులు నల్లగొండజిల్లా కలెక్టర్ శ్రీ అల్లయార్ ఖాన్ అధ్యక్షతన యిటీవల సమావేశమై నల్లగొండ జిల్లాలో 1961-62 లో ఉత్తమముగా కృషిచేసిన గ్రామసేవకునిగా సయ్యద్ యాసిన్‌ను యెంపిక చేశారు. శ్రీ సయ్యద్ యాసిన్ ఆలేరు పంచాయతీ సమితిలో ఆలేరు సర్కిలుకు చెందిన గ్రామసేవక్. ఇతడు గత 7 సంవత్సరాలుగా గ్రామసేవకుడుగా వ్యవహరిస్తూ గ్రామాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో నిర్విరామంగా కృషిచేసి మంచి ఫలితాలను సాధించిన కార్యకర్త వయస్సు 28 సంవత్సరాలు. యాసిన్‌కు చెందిన సర్కిల్‌లో 19,193 మంది జనాభా కలిగిన 7 గ్రామాలున్నాయి. 58-59 సంవత్సరంనుంచి గ్రామీణ స్థాయి కార్యకర్తల బహుమతిపథకం అమలు పరచబడుచున్నది.

—.—

అంతర్జాతీయ ఫిల్మ్ ఉత్సవాలకు చిత్రాల యెంపిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

జస్ టేక్ మే గంగా బహాతీ హై, హంబోజో, గంగా జమున (హిందీ). దేవి. సంపతి, పోస్టుమాస్టర్ (బెంగాలి) చిత్రాలు క్యాన్స్, బెర్లిన్, మెల్బోర్న్, సిడ్నీ, కార్లోవీవారీలో జరుగు ఫిలిం ఉత్సవాలకు యెంపిక చేయబడినవి.

ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ప్రొడ్యూసర్ల ప్రాంతీయ సంఘాలు, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సిఫార్సులపై పై యెంపిక జరిగింది.

మే 7 నుండి 21 వరకు జరుగు కాన్స్ ఉత్సవానికి "దేవి", జూన్ 22 నుండి జూలై 8 వరకు జరుగు బెర్లిన్ ఉత్సవానికి "హంబోజో", మే 24 నుండి జూన్ 9 వరకు జరుగు మెల్బోర్న్ ఉత్సవానికి "జస్ టేక్ మే గంగా బహాతీ హై", జూన్ 1 నుండి ప్రారంభమగు సిడ్నీ ఉత్సవానికి "సంపతి", పోస్టు మాస్టర్, జూన్ 9 నుండి ప్రారంభమగు కార్లోవీవారీ ఉత్సవానికి "గంగాజమునా" ఎన్నుకోబడినవి,

—.—

నోబెల్ బహుమాన గ్రహీత శాస్త్రవేత్త ఆర్థర్ కాంప్టన్ మృతి

సెయింట్ లూయీ (మిసౌరి) ఏప్రిల్ 2

నోబెల్ బహుమాన గ్రహీత, ప్రముఖ విజ్ఞానశాస్త్రవేత్త, "మానవ సౌభ్రాతృత్వం"పట్ల అకుంఠిత విశ్వాసం గల డాక్టర్ ఆర్థర్ హెచ్. కాంప్టన్, మార్చి 15 వ తేదీన మెదడులో రక్తస్రావం, నిమోనియావల్ల తన 69 వ ఏట మరణించారు.

అమెరికా ప్రభుత్వం తొలి అణుబాంబు తయారు చేసేటందుకు తోడ్పడిన లేబరేటరీకి రెండవ ప్రపంచ యుద్ధకాలంలో, డాక్టర్ కాంప్టన్ డైరెక్టరుగా ఉన్నారు. ప్రపంచములో సర్వమానవాళి సంక్షేమం అభివృద్ధి చేసే అణుశక్తి శాంతియుత ప్రయోజనాలను ఆయన ఎప్పుడో ఊహించగలిగాడు.

1927 లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమానాన్ని డాక్టర్ కాంప్టన్‌కూ బ్రిటిష్ శాస్త్రవేత్త డాక్టర్ చార్లెస్ విల్సన్‌కూ కలిపి ఇచ్చారు. శాంతి విషయమై బహ్ స్టయిన్ సిద్ధాంతాలలో ఒకదానిని, డాక్టర్ కాంప్టన్ తన 35వ ఏట కనిపెట్టినప్పుడే "కాంప్టన్ ఎఫెక్ట్స్" అనేది ధ్రువపరిచింది.

ఆఫ్రికా, ఆసియాలాటిన్ అమెరికా ప్రముఖులకు ప్రజాస్వామ్యము మీద అమెరికన్ గ్రంథాలు పంపిణీ చేసేటందుకు ఫ్రీడమ్ హౌస్ బుక్ సెలెక్షన్ కమిటీని స్థాపించిన 74 మంది లో ఆయన కూడా ఉన్నారు.

షికాగో యూనివర్సిటీలో ఆయన 22 సంవత్సరాలు అధ్యాపకుడుగా పనిచేశారు- సెయింట్ లూయీలోని వాషింగ్టన్ యూనివర్సిటీ ఛాన్సెలర్‌గా కూడా పనిచేశారు.

ఏప్రిల్ 6 న కాశ్మీర్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

జమ్మూ, ఏప్రిల్ 2

జమ్మూ - కాశ్మీర్ నూతనమంత్రి వర్గం ఏప్రిల్ 6 న ప్రమాణ స్వీకారం చేస్తుంది. అదేరోజు స్పీకర్ యెన్నికానంతరం శాసన సభ, శాసన మండలి సంయుక్తసమావేశంలో సదరు రియాసత్ శ్రీ కరణ్‌సింగ్ ప్రసంగిస్తారు.

అహమద్‌నగర్ జిల్లాలో గుల్హాటీ కమిషన్ పర్యటన

పర్యటనానంతరం షోలాపూర్‌కు ప్రయాణం

అహ్మద్‌నగర్, ఏప్రిల్ 2

గుల్హాటీ కమిషన్ సభ్యులు మహారాష్ట్ర పర్యటనలో భాగమానికి గురైన అహ్మద్‌నగర్ జిల్లా ప్రాంతాలను రెండు రోజులపాటు పర్యటించి గత సాయంత్రం షోలాపూర్ వెళ్ళారు.

రాష్ట్రంలో కరువుకు మిక్కిలి గురి అయిన ప్రాంతాలకు నీటి పారుదల సౌకర్యాల ఒనగూర్చు కుకాడి, భీమా ప్రాజెక్టులకు పుష్కలముగా నీటిని లభింప జేయాలని అభ్యర్థిస్తూ శ్రీగొండలో శ్రీ బి. భరాస్కర్ ఎం ఎల్.ఏ ఒక నివేదికను సమర్పించారు.

కోయాగాన్ టాకా వంతెన దగ్గర గోదావరి నదిని దాటి శనివారము సాయంత్రం అహ్మద్‌నగర్ జిల్లాలో ప్రవేశించిన కమిషన్ సభ్యులకు జిల్లా వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు సభ్యులు స్వాగతం చెప్పారు. ప్రజలు విస్తృతంగా నీటి సౌకర్యాలు కలిగించాలని అభ్యర్థించారు. అహమదునగర్ జిల్లా అభివృద్ధి సంఘ సభ్యులతోను, జిల్లా రైతుసంఘ ప్రముఖ ప్రతినిధులతోను కమిషన్ సభ్యులు చర్చలు జరిపారు.

కాటకాలకు గురియగు ప్రాంతాలు కృష్ణా గోదావరి మరియు వాటి ఉపనదుల ఎగువ భాగాలలో ఉన్నందున నదీజలాలపై మొదటి హక్కు ఉన్నదని పలువురు కమిషన్‌కు తెలిపారు. కుకాడి ప్రాజెక్టుకు అదనముగా నీరు లభింపజేయాలని, ములా ప్రాజెక్టును విస్తృతపరచు అవసరముందని ప్రావరా, గోదావరి కాలువల క్రింద వ్యవసాయాన్ని విస్తృతపరచాలని గూడ కమిషన్‌కు తెలిపారు. గ్రామ ప్రాంతములలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కలిగించుటకు గూడ నీరుకావాలని పలువురు సూచించారు.

...—

గుంటూరు జిల్లాలో శ్రీ సాధూజీ పర్యటన

మద్యనిషేధచట్టం అమలు పరిశీలనకై

హైదరాబాద్, ఏప్రిల్ 2

రాష్ట్ర మద్యనిషేధోద్యమ సమితి అధ్యక్షులు, సర్వోదయ వాయకులు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ఈనెల 6 వ తేదీనుంచి గుంటూరు జిల్లాలో పర్యటిస్తారు. అంధ్రజిల్లాలలో మద్యనిషేధం ఎలా అమలుపరచబడుతున్నది గమనించడానికై ఈ పర్యటన యేర్పాటు చేయబడినది. శ్రీ సాధూజీ తమపర్యటనలో మంగళగిరి, గుంటూరు పట్టణాలను సందర్శించి అక్కడ ఉన్న ప్రొహిబిషన్ స్టేషన్ యెలా పనిచేస్తున్నది పరిశీలిస్తారు. శ్రీ సాధు సుబ్రహ్మణ్యం పర్యటనలో మద్యనిషేధోద్యమసమితి కార్యదర్శి శ్రీ బి సి హెచ్, రంగారెడ్డి, సంస్థ కోశాధికారి శ్రీ జి. మాడిశ్యారావు పాల్గొనుతారు.

...—

పాకిస్తానీయులచే ఒకస్త్రీ కాల్చివేత

జమ్మూ, ఏప్రిల్ 2

ఇచటికి 45 మైళ్ళ దూరంలో ఛాంజ్ పరిహద్దుపైన ఒక గ్రామం నుండి గత శుక్రవారం సాయుధ పాకిస్తానీయులచే ఒకస్త్రీ హత్యచేయబడిందని సమాచార మందింది.

10 మందిసాయుధ పాకిస్తానీయులు పశువులను దొంగిలించు నుద్దేశంతో సరిహద్దురేఖను రాత్రివేళ దాటి రాగా వారిని చూచిన ఒకస్త్రీ కేకలు వేసిందట. అందుపై వారామెపై తుపాకి పేల్చి చంపారు. అతర్వాత కొన్ని పశువులను తోలుకు వెళ్ళారట.

భద్రతా మండలిలో కాశ్మీరు సమస్య

ప్రస్తుత చర్చకు తేగూడదని జమ్మూ-కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్సు సూచన

రావల్పిండి ఏప్రిల్ 2

జమ్మూ-కాశ్మీరు ముస్లిము కాన్ఫరెన్సు వర్కింగు కమిటీ కాశ్మీర్ సమస్యను ప్రస్తుతానికి భద్రతామండలిలో యెత్తవద్దు పాకిస్తానును కోరింది.

ప్రస్తుతం పాకిస్తానుకు మద్దతునన్నగిల్లినందున అట్టిచర్య తగదనిమాత్రం చదలుంది. కాశ్మీర్-పాకిస్తాన్ దేశాలు చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలను ప్రతిపాదనను గూడ అంగీకరించ గూడదని వర్కింగు కమిటీ కోరింది.

లఘుపరిశ్రమల అభివృద్ధికి 3వ ప్రణాళికలో అధిక ప్రాధాన్యం

ఇవ్వబడుచున్నదని లఘుపరిశ్రమల బోర్డు సమావేశాన్నారంభిస్తూ శ్రీ షావెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరం నుండియే లఘు పరిశ్రమల అభివృద్ధికయి అధిక ప్రాధాన్యమునిస్తూ గత ప్రణాళికలకంటే అధికంగా కొత్త అంశాలకు, పరిశ్రమలకు లఘు పరిశ్రమల రంగం విస్తరించేందుకు ప్రయత్నం జరుగుచున్నదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా చెప్పారు.

రెండవ ప్రణాళికా కాలములో ఇంజనీరింగ్ పరిశ్రమలకు ప్రాముఖ్యము లభించింది. మూడవ ప్రణాళికలో రసాయనిక పరిశ్రమలపట్ల శ్రద్ధ వహించబడుచున్నది. లఘుపరిశ్రమల రంగంలో ప్లాస్టిక్ ముడి పదార్థాల ప్రాసెసింగ్, అద్దకపు వస్తువులు, పెయింట్లు, వార్నిషులు, కెమికల్‌లు మొదలగు పరిశ్రమల అభివృద్ధికి గొప్పఅవకాశ ముంది.

లఘుపరిశ్రమల బోర్డు రెండు రోజుల సమావేశాన్ని శ్రీ షా నేడు ప్రారంభించారు. బోర్డుకు వారు అధ్యక్షులు. సమావేశములో బొంబాయి, కేరళ ముఖ్యమంత్రులు, రాష్ట్రాల పరిశ్రమల ఆయా రాష్ట్రాల మంత్రులు, అధికారులు, లఘుపరిశ్రమల ప్రతినిధులు పాల్గొనుచున్నారు.

లఘుపరిశ్రమల అభివృద్ధికి తీసుకోబడిన చర్యలను వివరిస్తూ మూడవ ప్రణాళికలో వాటికయి 114.89 కోట్లు కేటాయించ బడినవని, యీ 5 వత్సరాలలో యితర ఏజెన్సీల ద్వారా 200 కోట్లు లభ్యమవుతాయని ఆశించబడుచున్నదని షా తెలిపారు.

టెక్నాలజీలోని విస్తృత శాఖలు వివిధ వస్తువుల ఉత్పత్తితో లఘుపరిశ్రమలను వృద్ధి పరచుటకు మిక్కిలి సహాయ పడుతున్నాయి. పరిశ్రమలకు ఉక్కు కొరత తీరిందని, ప్రత్యేక రకాల ఉక్కు దిగుమతియగుచున్నదని, సాంకేతిక విషయాలతో గూడ అభివృద్ధి జరిగిందని శ్రీ షా తెలిపారు

మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరమయిన గత సంవత్సరం 41318 యూనిట్లకు సాంకేతిక సలహాయివ్వబడింది- నూతన పరిశ్రమల నెలకొల్పుటకు 28,591 పార్టీలకు సహాయ మందజేయబడింది.

హైదరాబాదులోని కేంద్ర పారిశ్రామిక విస్తరణ శిక్షణ సంస్థలో 500మందికి శిక్షణసౌకర్యాలు కల్పించబడతాయని శ్రీ షా వెల్లడించారు. ప్రస్తుతం అందు 63మందికి శిక్షణ కవకాశముంది.

లఘుపరిశ్రమల ద్వారా 1961లో ఉత్పత్తియయిన అద్దకపు రంగుల విలువ 8 కోట్లు మూడవ ప్రణాళికాంతానికి యీ మొత్తం 8 లేక 10 కోట్లకు పెరిగే అవకాశముంది.

లఘుపరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు తయారుచేయు పథకాలను 1960 వరకు లఘుపరిశ్రమల అభివృద్ధి కమిషనర్‌కు ఆమోదానికయి అందాల్సి యుండేది. ఇపుడు అట్టి పద్ధతికి స్వస్తి చెప్పబడింది. 6 వేలకుతక్కువ జనాభావున్న గ్రామీణ ప్రాంతాలలో మూడవ ప్రణాళికాంతానికి 500 నుండి 1000 వరకు గ్రామీణ పారిశ్రామిక క్షేత్రాలు నెలకొల్పబడతాయని షా చెప్పారు. 1961వరకు ఆమోదింపబడిన 2.0 పారిశ్రామిక క్షేత్రాలలో 70 పూర్తయినవని, 1400 ఫ్యాక్టరీలు ఉత్పత్తి వారంభించినవని, యిందు 15,000 మందికి ఉద్యోగాలు లభించినవని, సంవత్సరానికి రు. 15కోట్ల విలువగల వస్తూత్పత్తి జరుగుచున్నదని ఆయన తెలిపారు.

...—

అంగీకార ప్రకారం మండాలాయ్ ప్రవర్తించ లేదు

శ్రీ కాఖత్‌మల్ జైన్ ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

పోర్టుఫోలియోల పునఃసంపకం విషయమై భేదాభిప్రాయాలు కలిగి ఆర్థికశాఖను స్వీ



హైదరాబాదు-ఎ

బుధవారం ఏప్రిల్ 4

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: శ్రీకృష్ణ కంధార్థ దరువులు, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 కర్ణాటక సంగీతము, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగధైరవి, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 శ్రామికుల కార్యక్రమం, (విజయవాడ నుండి రిలే), 1-00 మ. మహిళా సమాజం, 1-30 తె- ఎమ్-లేగ్: తుమ్రీ, దాద్రా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్ రవీంద్రనాథ్ టాగోర్ ప్రకృతి ప్రసంగము (హిందీ) డా॥శివదాత్, 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-00 నాటిక (మద్రాసునుండి రిలే), 8-30 కదంబము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లములో ప్రసంగం, 10-00 నాటక సప్తాహము (విజయవాడనుండి రిలే). 11-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140) కి లో సై

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కర్ణాటక సంగీతము, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత రూపకముమండి తాన్సేన్ పాటలు వసంతోత్సవము, 9-30 హైదరాబాదు ఎ వలె. 11-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం. 6-35 భక్తి రంజని: (హైదరాబాదునుండి రిలే), 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ వలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 శ్రామికుల కార్యక్రమము, 1-00 మ హిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 మిడిమాల, ఇతర ప్రాంత సంగీతం (బెంగాల్), 1-50 తె-వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తా చిత్ర సమీక్ష, 7-40 విరామ సంగీతం, 7-45 లలిత సంగీతం: విజయమూరి సరస్వతి, 8-00 నాటిక (మద్రాసునుండి రిలే), 8-30 ఎ-ఐ-ఆర్- వాద్యబృందం, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: విజయమూరి సరస్వతి, 9-30 ఆంగ్లంలో ప్రసంగము, 9-45 రంగస్థల నాటిక (ఆహూతుల సమక్షమున), 11-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

—...

కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం

కరీంనగర్ జిల్లాలో

హైదరాబాదు, ఏప్రిల్ 2

కరీంనగర్ జిల్లాలోనిర్వహించబడ్డ కుటుంబ నియంత్రణ పథకపు శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జనాబ్ నూరుల్ హసన్ జాఫ్రీ గత నెల 25 న ప్రారంభించారు. ఆయన యీ సందర్భంలో మాట్లాడుతూ దేశంలోని ప్రజలు కుటుంబ నియంత్రణను పాటించవలసిన అవసరాన్ని వివరించారు. మొదటిరోజున శిబిరములో శిక్షణ పొందవచ్చిన విద్యార్థులు భారత దేశంలో యీపథకం అమలు పరచుటకుగల కారణాలను పరిస్థితులను గురించి చర్చలు జరిపారు. మర్నాడు శిబిరంలో కుటుంబ నియంత్రణ పథకం అమలుకు రోహదంచేసే ఎగ్జిబిషన్ యేర్పాటు చేయబడినది. ఈ ప్రదర్శనంలో వుంచబడ్డ సాధన సామగ్రిని వుపయోగించుటవల్ల కలిగే ప్రయోజనాలను గురించి విద్యార్థులకు వివరించబడినది. సాయంత్రం గ్రూప్ చర్చలు జరిగాయి. ఆఖరు రోజున సూపర్నెంట్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు శ్రీఅహ్మద్ హసన్ మహ్మద్ హుసేన్, కరీంనగర్ లోని కుటుంబ నియంత్రణశాఖ వైద్యాధికారిణి డా॥ కుమారి ఇ. డేవిడ్ మొదలైనవారు శిబిరాన్ని సందర్శించారు.

శ్రీ త్యాగరాజ సంగీతోత్సవాలు

కర్నూలులో

కర్నూలు, ఏప్రిల్ 2

కర్నూలు పట్టణములో శ్రీత్యాగరాజ సంగీతోత్సవములు ఈ నెల 5 నుండి 14 వరకు కర్నూలు గోకర్ణము శ్రీ రామభొట్లవారి శ్రీరామాలయములో ప్రతి దినము సాయంత్రం 6 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన జరుగుతుందని అర్గనైజరు శ్రీ రైరావురం రామయ్య తెల్పుతున్నారు.

ఈ సందర్భములో డాక్టర్ శ్రీ పినాకపాణి; ఇంకా మద్రాసు; హంపి బాదారు; గుంటూరు; బళ్ళారి నుండి సంగీత కళాకారులు వస్తారని కూడా తెల్పారు.

మాంసవికోతలసమావేశ నిర్ణయాలు

పట్టణ మాంస విక్రేతలు గత నెల 31 న జరిగిన సమావేశంలో క్రింది తీర్మానాలు చేశారు:

(1) ఎం. డి. యం. అక్టులోని 269 వ సెక్షను ప్రకారం మాంస విక్రేతలకు లైసెన్సులు తక్షణం మంజూరు చేయవలెను.

(2) మునిసిపాలిటీ వరంగా అక్రమముగ వసూలు చేయుచున్న పన్నులను తగ్గించవలెను.

(3) మాంసపు విక్రయశాలను, వాహనశాలను ఆధునిక పద్ధతులతో పునర్నిర్మించ వలెను.

.....

కంపోస్టుఎరువుతయారీ శిక్షణ శిబిరాలు

చిన్నకోడూరు, సిద్దిపేటలలో

హైదరాబాద్, ఏప్రిల్ 2

సిద్దిపేట సమితి బ్లాకు ఆధ్వర్యాన సిద్దిపేట, చిన్నకోడూరులలో కంపోస్టు ఎరువుల తయారీ శిక్షణ శిబిరాలు మూడురోజులపాటు నిర్వహించబడ్డాయి. ఈ రెండు శిబిరాలలోను బ్లాక్‌లోని వివిధ గ్రామాలకు చెందిన వందమంది రైతులకు కంపోస్టు ఎరువుల తయారీలో సంగారెడ్డిలో కంపోస్టు ఇనస్పెక్టర్ చే శిక్షణ ఇవ్వబడినది. నవీన పద్ధతులలో కంపోస్టు ఎరువులు తయారుచేయు పద్ధతులు రైతులకు వివరించబడినవి. మెదక్ జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ వి. శ్రీరాములు సిద్దిపేట సమితి బ్లాక్ అధ్యక్షులు శ్రీ కె. ఎల్లారెడ్డి సిద్దిపేట శిబిరములో శిక్షణ పొందిన రైతులనుద్దేశించి ప్రసంగించారు.

అన్నివిధాల అభివృద్ధి సాధించిన అమెరికన్ నీగ్రోలు

బొంబాయిలో నీగ్రో పత్రికా సంపాదకురాలి వివరణ

బొంబాయి, ఏప్రిల్ 2

అమెరికాలో నీగ్రోలు అన్ని రంగాల్లోనూ-విద్య, సాంఘిక, ఆర్థిక, ప్రగతరాజకీయంగాఅభ్యుదయమార్గాన మిస్తున్నారనీ, అమెరికన్ సమాజంతో సమాన ప్రతిపత్తి పొందగలమనే విశ్వాసంతో ఉన్నారనీ "ఎబనీ"పత్రిక మేనేజింగ్ ఎడిటర్ మిస్ ఇరాబెల్ శామ్సన్ బొంబాయిలోవెల్లడించింది.

షికాగో నగరంలో ప్రచురింపబడే ప్రముఖ అమెరికన్ నీగ్రో పత్రిక ఎబనీకి మిస్ శామ్సన్ 1951 నుంచీ మేనేజింగు ఎడిటరుగా పనిచేస్తున్నది. ఆమె గౌరవార్థం ఇండో-అమెరికన్ సొసైటీ జరిపిన ఒక సన్మానంలో ప్రసంగిస్తూ జాతి విచక్షణను మొదలంట రూపుమాపటానికి చట్టరీత్యానూ తదితరపద్ధతులు మూలముగానూ ఐసెన్ హోవర్ హయాంలోనూ, ప్రస్తుత కెనడీ హయాంలోనూ సమస్త ప్రయత్నాలు జరుగుచున్నవని మిస్ శామ్సన్ చెప్పింది. అయితే, అహంభావాన్ని, ద్వేషాన్ని చట్టరీత్యా రూపుమాపటం సాధ్యపడదనీ, దక్షిణాది రాష్ట్రాలలో దీర్ఘకాలముగా పాతుకొనిపోయిన జీవితరీతులు మారటానికి కొంతకాలం పడుతుందనీ అన్నదామె.

సైన్యంలోనూ మరికొన్ని ప్రాంతాల్లోనూ మాజీ ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ జాతీయ విచక్షణను నిర్మూలించారని మిస్. శామ్సన్ అన్నది. మంకుపట్టు పట్టుకునికూర్చున్న దక్షిణాది రాష్ట్రాల్లో, హింసాకాండ లేకుండా, పబ్లిక్‌స్కూల్ విద్యారంగంలో సూచనప్రాయంగా జాతి సమైక్యత ప్రవేశ పెట్టబడినదని చెప్పింది. దక్షిణాదిని ఇటీవల జరిగిన "బైకాయింపు" సత్యాగ్రహం ఫలితంగా ఇతర పబ్లిక్ ప్రదేశాల్లో జాతి విచక్షణ చాలవరకు తగ్గిపోయిందని తెలియజేసింది.

నీగ్రోలలో మధ్యతరగతి వారెక్కువ

కోటానుకోట్ల డాలర్లు వెచ్చించి వస్తువులు కొనుగోలుచేయ శక్తిగల మధ్యతరగతి నీగ్రో కుటుంబాల సంఖ్య ఇటీవలి సంవత్సరాలలో చాల ఎక్కువగా పెరిగింది అన్నదామె. ఈ యథార్థ విషయాన్ని నీగ్రో పత్రికలు వరిశోధనలు గావించి ఎబనీవంటి పెద్ద పెద్ద నీగ్రో పత్రికలను ప్రోత్సహించటం, వారి వస్తువులను పెరుగుతున్న నీగ్రో మధ్యతరగతి కుటుంబాలకు అమ్మటం జరుగుతున్నది.

—...

నెహ్రూకు పూర్తిస్వస్థత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

శుక్రవారం ప్రధాని శ్రీ నెహ్రూ ఉష్ణోగ్రత 100.8 డిగ్రీలుండింది. శనివారం ఉదయము యథాస్థితికి వచ్చింది. నిన్న దినమంతా విశ్రాంతి తీసుకొన్నారు. రాత్రికి నిద్రకూడ బాగావచ్చింది. ఇంకా విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినందున నేడు, రేపుకూడ కార్యక్రమాలన్నీ రద్దు చేయబడినవి.

.....

క్యాన్సర్ హాస్పిటల్ సూపరింటెండెంట్

హైదరాబాద్, ఏప్రిల్ 2

రేడియంఇన్‌స్టిట్యూట్, క్యాన్సర్ హాస్పిటల్ సూపరింటెండెంటు డా॥ సయ్యద్ అలీ యూరోపు, అమెరికా, కెనడా, ఆసియా దేశాలలో పర్యటించి నిన్న ఉదయం యిచటికి చేరుకున్నారు. వాంపల్లి రైల్వేస్టేషన్‌లో పలువురు ఆయనకు స్వాగతం చెప్పారు.

సహకార సంఘాలచే పారిశ్రామిక వాడల స్థాపన

జాతీయ భీమాకార్పొరేషన్ సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

పారిశ్రామిక వాడలు స్థాపించే విషయములో పారిశ్రామిక సహకార సంఘాలు జాయింటుస్టాకు కంపెనీలు ఇకముందు జాతీయ భీమాకార్పొరేషన్ నుంచి అప్పుతెచ్చుకోవచ్చు.

ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వము తయారించిన ఒక కొత్త పథకం ప్రకారము భీమా కార్పొరేషన్ వారు పారిశ్రామిక సహకార సంఘాలకీ, జాయింటుస్టాకు కంపెనీలకి పారిశ్రామిక వాడస్థాపించడానికయ్యే మొత్తం ఖర్చులో 60 శాతమువరకు ఋణాలు ఇస్తారు. కార్పొరేషన్ నుంచి ఋణం తీసుకునేముందు సహకార సంఘము గానీ, కంపెనీగాని 40 శాతం సొమ్ము కూర్చుకొని ఉండాలి. ఈసందర్భంలో రాష్ట్రప్రభుత్వాలు సహకార సంఘాలకీ, కంపెనీలకి సహాయపడవచ్చని కేంద్రము సూచించారు. 15, 20 సంవత్సరాల గడువులో తీర్చగలిగేట్లు ఈ సంస్థలకి రాష్ట్రప్రభుత్వాలు ఋణాలు ఇవ్వవచ్చన్నారు. అలాఇచ్చిన ఋణం మీదరాష్ట్రప్రభుత్వంపూరిగ్యారంటీ ఇవ్వాలనికూడా అన్నారు. ఆ ఋణం సాలీనా 18 దఫాలుగా తీర్చవచ్చును. మొదటి చెల్లింపు ఋణం పుచ్చుకున్న తేదీనుంచి మూడోసంవత్సరము జరగాలి.

సహకార పద్ధతిలో పారిశ్రామిక వాడల ఏర్పాటు గురించి చిన్నతరహా పారిశ్రామికులు తమధ్య ఉత్సాహం చూపుతున్నారు. మూడో ప్రణాళికాకాలములో దేశము మొత్తముమీద ఇటువంటి సహకార పారిశ్రామిక వాడలు మూడువరకు ఏర్పడతాయని అంతవా.

ప్రస్తుతము దేశములో పారిశ్రామిక సహకార సంఘాలు 30,000 వరకూ ఉన్నాయి. వీటిలో సభ్యులు 25 లక్షల మంది. చెల్లింపైన మూలధనము 11 కోట్ల పైచిలుకు ఈ సంఘాలలో సూటికి 88 చేతి పరిశ్రమలలోనూ, 8 కొబ్బరి పీచుకు సంబంధించి ఉన్నాయి.

—...

కోఆపరేటివ్ సుగర్ మిల్లులకు ఎల్. ఐ. సి. ఆర్థిక సహాయం

(మా విలేఖరి)

నిజామాబాద్, ఏప్రిల్ 2

నిజామాబాదు పట్టణము సమీపమున నిర్మించుచున్న సహకార చక్కెర ఫ్యాక్టరీకి లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ 20 లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చుటకు అంగీకరించినదనీ ఇట్టి అప్పును సులభవాయిదా పద్ధతులపై కట్టుటకుకూడ అంగీకరించినదనీ తెల్పినది. ఫ్యాక్టరీ నిర్మాణము త్వరలో కాగలదని ఫ్యాక్టరీ అధికారి చెప్పారు.

... ...

నిజామాబాదులో దగాకోరుల మోసాలు

నిజామాబాదు రైల్వే స్టేషన్ సమీపమునున్న రోడ్డు ప్రక్క ఒక జూదపు కేంద్రముగా నున్నది. అమాయకప్రజలను మోసపుచ్చుచుదబ్బును గడించుచున్నారు. పోలీసు తగుచర్య తీసుకొనక పోవడము విచిత్రముగా నున్నదని కొందరు మా విలేఖరికి చెప్పారు.

... ...

జిల్లాలో ఆర్.టి.సి. బస్సులపరిస్థితి

నిజామాబాదు జిల్లాలో ఆర్. టి. సి. బస్సులు తగు సమయానికి రాక ప్రయాణీకులు చాల ఇబ్బందులకు గురిఅగుచున్నారు. ఆర్మూరు బస్ స్టాండుకు చాదావు 50 బస్సులు వస్తున్నాయి. కాని ప్రయాణీకులకు మంచినీటి సౌకర్యము మూత్రశాలలు లేక చాల ఇబ్బందులు కలుగుచున్నవి. కామారెడ్డి కాలూకా కేంద్రం కాకుండ వ్యాపార కేంద్రంగానున్నది. అధికారులు ప్రయాణీకులపట్ల నిర్లక్ష్యముచేయుట విచిత్రముగానున్నదని మావిలేఖరి తెలియజేస్తున్నారు.

కుటుంబనియంత్రణను విధిగాపాటించాలి

బోలారం గ్రామంలో బోధన్ ఆర్. డి. వో విజ్ఞప్తి

నిజామాబాద్, ఏప్రిల్ 2

కుటుంబ నియంత్రణ పథకపు అమలును గురించిన శిక్షణ శిబిరం గత నెల 24, 25, 26 తేదీలలో జాన్సువాడ పంచాయతీ సమితికి చెందిన బోలారం గ్రామంలో నిర్వహించబడినది.

బోధన్ ఆర్. డి. వో. శ్రీ జి. నారాయణరావు శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ వానాటికి పెరిగిపోతున్న జనాభాను అదుపులో వుంచుటకై కుటుంబ నియంత్రణ విధానాన్ని పాటించటం దేశానికి లాభకరమన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. అంతేకాకుండా యీవిధానాన్ని పాటించిన వారికి మంచి ఆరోగ్యం చేకూరటమే కాక వారి కుటుంబాలకి ఆనందం చిగురించగలదని యీ విషయాన్ని ప్రతివ్యక్తి గుర్తించాలని ఆయన సభలో ఉద్ఘాటించారు విద్దలకు కనిన సౌకర్యాలు చేకూర్చుటకై వారి తలిదండ్రులు కుటుంబ నియంత్రణ సూత్రాలను విధిగా అమలుపరచటమవసరమని దానివల్ల కుటుంబ సభ్యుల సంఖ్య పరిమితం కావటానికాస్కారమేర్పడ లదని శ్రీ వారాయణరావుతన్నారు.

ప్రాథమికఆరోగ్యకేంద్రంవైద్యాధికారి డా॥ దేశపాండ్యే, బి. డి. వో శ్రీ బి. వి. ఎల్. నరసింహారావు ముఖ్య సేవిక శ్రీమతి భారత మాత. హెల్త్ విజిటర్ కుమారి జాన్ ఫాతిమా శిబిర ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. జాన్సువాడ సమితిబ్లాక్ అధ్యక్షులు శ్రీ ఎస్. లింగయ్యగుప్త సభకు అధ్యక్షతవహించారు. శిబిరంలో జాన్సువాడ మాధ్యమిక జాతీయపాఠశాల విద్యార్థినులచే సాంస్కృతికప్రదర్శనలు కుటుంబ నియంత్రణ పథకము గురించిన చలన చిత్ర ప్రదర్శనాలు, గత నెల 24, 25 తేదీలలోనిర్వహించబడ్డాయి. జాన్సువాడ సమితిలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మందికి శిబిరంలో శిక్షణ యివ్వబడినది.

—...

బ్రిటన్ సాంకేతిక శిక్షణ కళాశాలల నిర్వహణ మార్పు

లండన్, ఏప్రిల్ 2

బ్రిటన్‌లోని ఉన్నత సాంకేతిక శిక్షణ కళాశాలలన్నింటికి ఏప్రిల్ మొదటి తేదీనుంచి స్వతంత్రి నిర్వహణ సంస్థలు ఏర్పడినవి. విద్యాశాఖ నుంచి నేరుగా ధన సహాయం పొందును. బ్రిటన్‌లోని ఉన్నత సాంకేతిక విద్యాశిక్షణ కళాశాలలన్నింటిలో 9,000 మంది విద్యార్థులున్నారు. విద్యార్థుల సంఖ్యను 16,000 లకు పెంచేందుకు వీలుగా విస్తరణ జరుగుతున్నది. ఈ కళాశాలలు 1956 లో ఏర్పడినవి. 9 కళాశాలలున్నవి. పదవ ఉన్నత సాంకేతిక విద్యా శిక్షణ కళాశాల లండన్- బ్రసెల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఎట్ ఆక్షన్ ఏప్రిల్ మొదటి తేదీనుంచి పనిచేయుచున్నది.

కొండజాతుల సంక్షేమ సంఘంలో కొత్తసభ్యుడు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

కే. శ్రీ. శ్రీ బి. ఎస్. హిరే స్థానంలో కొండజాతుల కేంద్ర సలహా సంఘంలో సభ్యులుగా ఆచార్య ఎస్. ఆర్. భీసే నియమించారు.

ఈ సలహా సంఘం క్రిందటేడు జనవరిలో మరొక రెండు సంవత్సరాల పాటు ఉండేందుకు వీలుగా పునర్నిర్మించారు. ఆదిమ జాతుల సంక్షేమ విషయాలు, గిరిజన ప్రాంతాలఅభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకు ఈ సంఘం ఏర్పడివుంది.

నేడు, రేపు

సా॥ 2-30 గం.

ప్రత్యేక మ్యాట్నీలు

వినోదా వారి

దేవదాసు

(తెలుగు)

కొత్త ప్రింటు

తా: నాగేశ్వరరావు, సావిత్రి.

మనోహర్-సికింద్రాబాద్

నేటి రాత్రి

గణేష్ ప్రసాద్ మూవీస్

ఖడ్గ వీరుడు

(తెలుగు)

రాజేశ్వర్

సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

9 వ సంయుక్త వారము

రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్ వారి:

ఖైదీ కన్నయ్య

సాగర్-హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-45, 6-0 9-30

5 వ వారం

రాజరాజేశ్వరి- వరంగల్

మరియు

మోహన్- నిజామాబాద్.

—ఇండియా రిలీజ్

7 వ సంయుక్త వారము

ఆర్. ఎస్. బి. ఫిల్మ్స్:

రంగోలి

తా: వైజయంతిమాల, కిషోర్ కుమార్, వజీర్ హుసేన్.

దర్శకత్వం: అమర్ కుమార్.

సంగీతం: శంకర్ జైకిషన్.

లిబర్టీ హైదరాబాద్

ప్రకాష్

(మంగళ్ హాట్) హైదరాబాద్

నేడు 2 ఆటలు: 6-30, 9-30.

—శ్రీ సిని కార్పొరేషన్ విడుదల.

నేడు, రేపు

సా॥ 2-30 కు

ప్రత్యేక మ్యాట్నీలు

ఎమ్. ఎ. పిక్స్.

మాంగల్యం

తా: శాంతారావు, దేవిక, రాజబాల, రాజశ్రీ, హేమలత.

కమల్ టాకీస్

చాదర్ ఘాట్

మహత్తరమైన 2 వ వారం

వాసు ఫిల్మ్స్ (మద్రాసు) వారి

"యూల"

తా: వైజయంతిమాల, సునీల్ దత్, ప్రాణ్.

దర్శకత్వం: కె. శంకర్

సంగీతం: సలీల్ చౌదరి

నగరములో అధునాతన పద్ధతిలో అమర్చబడిన అందమైన థియేటర్

నారంగ్

(ఎయిర్ కండిషన్డ్)

ఆటలు: 12-15, 3-30, 9-30

మరియు 5 తేది గురువారము ఉ॥ 9-30 గంటలకు ప్రత్యేక ఆట

ప్రతిరోజు ఉ॥ 10-0 నుండి 12-0 మధ్యన అడ్వాన్సు బుకింగ్.

మరియు మోహన్-చారంగాబాద్

—ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్

విశ్వమందలి 40 దేశములలో లక్షలాది ప్రజలు ఉషా పంకాలను కోరుతున్నారంటే, వాటి నాణ్యత, ఇంజనీరింగులోని సూక్ష్మమగు పనితనమే కారణము.

ప్రపంచమందలి మంకాల కార్ఖానాలలో కల్లా పెద్దదగు ఒక్క స్థలమందు నిపుణులగు పనివారలచే తయారు చేయబడిన ఉషా పంకాలు భారత దేశమందు అత్యధికముగా అమ్మబడు గౌరవమును పొందుచున్నవి.

మీరొక పంకాను కొనునప్పుడు, ఉషాను పూర్తిగా విశ్వసించి కొనండి.... నేడు అమ్మబడు పంకాలలో అది అన్నిటికన్న ఎక్కువగు ప్రశాదరణను పొందుతున్నది.

గృహమునకు కావలసిన అత్యుత్తమమైనది

అన్ని సీలింగు ఫ్యానులకు జంట బాల్ బేరింగులు సమకూర్చుటవల్ల దీర్ఘకాలము చెడిపోకుండ పనిచేయుట తథ్యము.

ఉషా పంకాలు

డీ జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.

ఏజంటులు:

(1) ఏజంట్స్ & డిస్ట్రిబ్యూటర్స్ ప్రయివేట్ లిమిటెడ్. 106, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్.

(2) మెసర్స్: నథూలాల్ జి, 67/ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.



PARLE BOTTLING CO PVT LTD. 6-3-629, KHAIRTABAD-HYDRABAD-4. TEL: No: 34883.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ వర్తకులు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, ఏప్రిల్ 2
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్తి బియ్యం	56-00 58-50
గుజ్జలు	59-50 61-00
నెం. 19 నెంబర్లు	57-00 60-00
దొడ్డు బియ్యం	55-00 56-00
గర్కలు	56-00 57-00
వానకరాంలు	59-00 61-00
బంగారు తీగెలు	78-00 80-00
గొట్టెబియ్యం	50-00 52-00
24 నెంబర్లు	64-00 66-00
ఎస్.కె.కె. బియ్యం	62-00 68-00
కొత్త సాంబర్లు	62-00 78-00
పాత సాంబర్లు	78-00 98-00
కుసుమ బియ్యం	56-00 58-00
పచ్చకొన్నలు	86-00 86-50
చప్టి కొన్నలు	87-00 89-00
తెల్లకొన్నలు	42-00 46-00
పసుపు	116-00 119-00
కందులు పెద్దవి	41-00 48-50
కందులు చిన్నవి	85-00 87-00
మినుములు	61-00 65-00
సెనగలు	40-00 48-00
పెసలు	48-00 48-00
ఉలవలు	26-00 29-00
బెల్లం	34-00 40-00
మిరపకాయలు	90-00 178-00
చింతపండు	60-00 100-00
వుల్లిగడ్డ	6-00 12-75
యెల్లిగడ్డ	60-00 85-00
తెల్లనువ్వులు	114-00 182-00
ఆముదాలు	68-00 65-00
ధనియాలు	64-00 72-00
కుసుమలు	45-00 47-25
ఇలాతిపల్కు పెద్దది	100-00 102-00
ఇలాతిపల్కు నం: 18	76-00 82-00
బన్సి గోధుమలు	58-00 68-00
కర్‌బతి గోధుమలు	55-00 60-00
పత్తిగింజలు	85.00 87-50
కందిపప్పు పెద్దది	58-00 59-00
కందిపప్పు చిన్నది.	50-00 52-50
సెనగపప్పు	48-00 52-00
మినుపపప్పు	86-00 89-00
పెసరపప్పు	68-00 68-00
పల్కుమానె 10 కిలో	19-19 19-25
కల్నిపిండి	22-50 22-75
ఆముములు	34-00 40-00

ఉద్యోగ పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులయ్యేందుకు కృషి

వెనుకబడిన తరగతులవారికి మంత్రి శ్రీ యం. పళ్ళంరాజు సలహా

హైద్రాబాద్, ఏప్రిల్ 2

వెనుకబడ్డ తరగతులకు చెందిన వారు తమ సామాజికాభివృద్ధి కొరకు దృష్టిని కేంద్రీకరించి దీక్షతో కృషి చేయాలని ముఖ్యముగా విద్యారంగములో యీ కులాలవారు ప్రగతిని సాధించడానికై యెక్కువశ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర పశుపోషణశాఖా మంత్రి శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు నిన్న ఇక్కడ జరిగిన అభినందనసభలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వెనుకబడ్డ తరగతుల సంఘము తరపున రాష్ట్రమంత్రులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు, డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, స్టేట్ మంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి ప్రభృతులను అభినందించుటకై నిన్న ఇక్కడ (సేవాసదన్‌లో) సన్మానసభ జరిగింది. ఈ సందర్భములో సంస్థ తరపున పై నూతన మంత్రులకు సన్మాన పత్రాలు అందచేయబడ్డాయి. మంత్రి శ్రీ పళ్ళంరాజు వెనుకబడ్డ తరగతుల సంఘము చేసిన సత్కారానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రములో కమ్యూనల్ జీవో అమలును గురించి ప్రస్తావించి యీ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదన్న అభిప్రాయాన్ని వ్యక్తముచేస్తూ యీ సందర్భములో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి వ్యక్తిగతముగా తామీ ఇవ్వటం జరిగిందన్నారు. వెనుకబడ్డ తరగతులకు చెందినవారు ఇతరులు (అభివృద్ధి చెందిన వర్గాలవారు) రాష్ట్రములో నిర్వహించబడే సర్వీసు కమీషన్ పోటీపరీక్షలలో ఉత్తీర్ణులు కావటానికి ప్రయత్నించాలని హితవు చెప్పారాయన. రాష్ట్ర వెనుకబడ్డ తరగతుల సంఘ అధ్యక్షులు శ్రీ గౌతులచ్చన్నతో తమకుగల సన్నిహిత సంబంధాలను పేర్కొంటూ శ్రీ లచ్చన్న దేశములోసాగిన ప్రతి జాతీయోద్యమములోను తనతో కలిసి పని చేసిన వ్యక్తియని మంత్రి శ్రీ పళ్ళం రాజు చెప్పారు. జాతిపిత పూజ్యబాపూజీ బహుకాలముగా సంఘములో వెనుకబడ్డవారిని ప్రోత్సహించి వారికి సమాజములో సమాన ప్రతిపత్తి కల్పించటమే పరమాశయముగా పెట్టుకొని కృషిచేయ ప్రారంభించారని చెప్పి ఆ మహనీయుని ఆశయాన్ని సఫలీకృతం చేయవలసిన బాధ్యత యీ తీరానికి చెందిన వారిపై ఉన్నదన్నారాయన.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని స్వంతానికి వినియోగించుకోవలసిందని వెనుకబడ్డ తరగతులవారికి మంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య విజ్ఞప్తి చేశారు ప్రస్తుత రిస్థితుల దృష్ట్యా విద్యారంగములో అభివృద్ధి చెందటానికి ఈవర్గాలవారు యెక్కువ కృషి చేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారాయన.

పబ్లిక్ వర్క్సుమంత్రి మిర్ అహ్మద్ అలీఖాన్ భవిష్యత్తుకొరకు వెనుకబడ్డ తరగతులవారు యెక్కువ దీక్షతో పనిచేయాలన్నారు.

సభలో మంత్రులు ప్రసంగించుటకు ముందు వారికి సంస్థ తరపున తెల్గులో సన్మాన పత్రం శ్రీ వారాయణ రావుచే సమర్పించబడినది.

శ్రీ గౌతులచ్చన్న మంత్రులను అసెంబ్లీకి యెన్నికైన నూతన సభ్యులను సభికులకు పరిచయముచేసి వెనుకబడ్డ తరగతుల సంఘము చేస్తున్న కృషిని వివరించారు.

నగర వార్తలు

నాంపల్లిలో శ్రీరామ నవసంతనవ రాత్రోత్సవాలు

నాంపల్లి రైల్వేస్టేషన్ గూడ్సు గేటు సమీపంలోని శ్రీ హనుమద్దేవాలయంలో ఈ నెల 6వ తేదీ నుంచి 14వ తేదీవరకు శ్రీ రామనవంతనవ రాత్రోత్సవాలు జరుగుతాయి. యీ సందర్భంలో ప్రతిరోజూ రాత్రి 8 గంటలనుంచి 11 గంటలవరకు వివిధ కార్యక్రమాలునిర్వహించబడతాయి. 6వ తేదీ ఉదయం 9 గంటలకు కలశస్థాపన, సాయంత్రం పంచాంగ శ్రవణం, రాత్రి శ్రీ పోతూరి మధుసూధనరావుచే పార్వతీ పరిణయం హరికథా కాలక్షేపం జరుపబడుతాయి.

కొత్తగూడెం పోలీసు కాల్పుల విచారణ

ఖమ్మం, ఏప్రిల్ 2

ఖమ్మంజిల్లా మేజిస్ట్రేటువారి ఉత్తరువు ననుసరించి, ఖమ్మం ఎడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు శ్రీ ఇ. యల్. రెడ్డి, యీ నెల 8 నుండి కొత్తగూడెము రెవెన్యూ డివిజినల్ ఆఫీసరు కార్యాలయములో ఇటీవల జరిగిన కొత్తగూడెం పోలీసు కాల్పులను గూర్చి విచారణ జరుపుతారు. పోలీసు కాల్పులకు సంబంధించిన వివరములు తెలిసిన వారు 8వ తేదీవగలు 10-30 గంటలకు కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరువారి కార్యాలయములో విచారణచేయు మేజిస్ట్రేటు వారియెదుట హాజరయినచో సాక్ష్యముఇవ్వవలసిన కాలము, తేదీవారికి తెలియచేయబడునని ఒక పత్రికా ప్రకటన చేయబడింది.

6-4-62 న
శతదినోత్సవము
జరుపుకొనున్న
అన్నపూర్ణా వారి

ఇద్దరు మిత్రులు
దీపక్ మహల్
హైదరాబాదు
రోజూ: 2-30, 6-30 0 9-30.
నవయుగ విడుదల.

ఉగాది శుభవార్త!
ఒక మానవుని పుత్రికను
పెండ్లాడదానికి దేవుడే
ప్రతినబూనిన చిత్రకథ!!
ప్రేమించిన ఆమెను పెండ్లాడ దేవుడు పడిన పాట్లు!!!
అందమైన "గేవాకలర్" పంచరంగులలో

శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్
సమర్పించు నరసూవారి
శ్రీ వల్లీ కళ్యాణం
(సుబ్రహ్మణ్య స్వామి పుణ్యకథ)
నటీనటులు: పద్మిని, రాగిణి, శివాజీగణేశన్, చంద్రబాబు, టి. ఆర్. మహాలింగం.
దర్శకత్వం: టి. ఆర్. రామన్న
రచన: శ్రీశ్రీ
సంగీతం: టి. చలపతిరావు
అశోక్ హైదరాబాద్
మనోహర్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:— 3-15; 6-30, 9-30.
—వాణి విడుదల.

5-4-62 గురువారం సా॥ 2-30 కు విడుదల
ఇద్దరు కొడుకుల గాథ: ఒకరు దోపిడి దొంగ
మరొకరు సి. ఐ. డి.
అమృత్‌కళా ప్రొడక్షన్స్
ఇద్దరు కొడుకులు
(తెలుగు).
తా: ఎమ్. జి. రామ్‌చంద్ర, బి. సరోజాదేవి, కన్నాంబ మరియు కామినీచంద్ర.
దర్శకత్వం: ఎమ్. ఎ. తిరుముగం
సంగీతం: మల్లేశ్వర్ రావు
(6-4-62 నుండి)
సాగర్ హైదరాబాద్
చిత్రా సికింద్రాబాద్
తదుపరి మార్పు: రాజరాజేశ్వరి— వరంగల్
—ఈస్టుఇండియా విడుదల.

EditedPrinted and Published by N. Narotham Reddy
A. for the Golkonda Publication Ltd.
Golkonda PrintingPress Hyderabad A.P.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
టెండర్ నోటీసు

1-4-1962 నుండి 31-3-1963 వరకు ముద్రణ, బైండింగుల నిర్వహణకై సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకంచేసిన వారిచే 1962 ఏప్రిల్ 9వ తేదీ మధ్యాహ్నం 1 వరకు గైకొనబడి అదేరోజు 2 గంటలకు హాజరుగాఉన్న టెండరుదార్లముందు విప్పబడతాయి.

9-4-62 వరకు కార్యాలయం పనిచేసే వేళల్లో ప్రతికి రూపాయి చొప్పున మున్సిపల్ ట్రెజరీలోకట్టి పరతులు ఇతర వివరాలు పొందవచ్చును.

హైద్రాబాద్ స్టేట్ బ్యాంకు నగర శాఖలో వాన్ మున్సిపల్ ఫండ్స్ పర్సనల్ డిపాజిట్ల అకౌంట్ క్రింద ఎర్నెస్టుమనీగా రు. 224 కట్టి చలాన్ టెండరుతోపాటు జతపరచాలి.

కమిషనర్.

హైద్రాబాద్ హౌసింగ్ బోర్డు
వాయిదాల పద్ధతిన తక్కువ ఆదాయవర్గ గృహముల అమ్మకపు
నోటీసు

ఈ సందర్భమున బోర్డుచే నిర్ణయించబడిన రెగ్యులేషనులలో పేర్కొనబడిన నిబంధనలను బట్టి దిగువ నుదాహరించిన వివరములుగల గృహములు వాయిదాల పద్ధతిన అమ్మకమునకు గలవు.

రెగ్యులేషనులతో అమ్మబడే నిర్ణీత దరఖాస్తు ఫారములను అమ్మకపుపన్ను మినహాయించి సెట్టుకు రు. 2/- చెల్లించే యెడల హౌసింగ్ బోర్డు కార్యాలయమునుండి పొందవచ్చును. గృహముల కేటాయింపునకు యీ దరఖాస్తుల పరిశీలించబడును.

దిగువ నుదాహరించిన వివరముల ప్రకారం కోరబడిన డిపాజిట్ పైకమును చెల్లించినట్లుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, గన్‌ఫౌండ్రినుండి చలాన్ పొంది, అట్టి దానిని దరఖాస్తువెంట జతపరుచవలెను.

(1) 4 గదుల సెమ్మెంట్‌కు రు. 400/-
(2) 3 ,, ,, రు. 300/-
(3) 2 ,, ,, రు. 200/-
(4) సింగిల్ ,, ,, రు. 100/-

రెగ్యులేషనులకు భాయపరచు దరఖాస్తులు విడిగా పరిశీలించబడును. దరఖాస్తుదారు తనకు కావలసిన గృహముయొక్క ప్రదేశము, తరగతి పేర్కొనవలెను. రెగ్యులేషనులలోని నిబంధన ప్రకారం కేటాయింపు దరఖాస్తుదార్లను ఎన్నుకోబడును. దరఖాస్తుదారు ఇంతకుముందే అమ్మకమునకుగల గృహములలో నివసించుచుండే యెడల, అట్టివారు గృహముయొక్క ప్రదేశము, తరగతిని ప్రత్యేక ఉత్తరంద్వారా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, హౌసింగ్ బోర్డు అడ్రసుకు పంపుచు అట్టి దానిని దరఖాస్తుకు జతపరుచవలెను. ఎలాట్‌మెంట్ కంట్రోలర్‌చే కేటాయింపబడిన గృహము లేక గృహములలో నివసించుచున్న వ్యక్తి/వ్యక్తినియొక్క ఉద్యోగపు పదవి, అడ్రసు మరియు నివసించుచున్న తేదీనికూడా పేర్కొనవలెను. ఈ వివరములను దరఖాస్తుదారుని వేతనపు బిల్లులలో ఆఫీసరుచే నిజమైనవని రుజువుపరుచవలెను. తన వేతనపు బిల్లులను స్వయముగా తీసుకొనే గెజిటెడ్ ఆఫీసర్ల విషయములో తనచే సంతకము చేయబడిన వివరముల డిక్లరేషన్ అంగీకరించబడును.

ఈ గృహములలో నివసించకుండావుండి, ఇప్పుడు కేటాయింపుకు వాయిదా పద్ధతి అమ్మకమునకు ఎన్నుకోబడినట్లి దరఖాస్తుదారునకు పర్మిషనుతము స్వాధీనము చేసుకొనివున్నవారు మారిపోయి గృహము ఖాళీగావున్నప్పుడు స్వాధీనపరుచబడును. ఈ విధముగా అయివున్నట్లయితే, దరఖాస్తుదారు, గృహమును కేటాయించిన వెంటనే గృహముయొక్క పాట ఖరీదులో 20% పైకం చెల్లించవలెను. లేని యెడల కేటాయింపు రద్దుపరుచబడును.

సంబంధించిన దరఖాస్తుదార్లు అనుసరించుటకు దిగువ సూచనలు యివ్వబడినవి :-

(1) హౌసింగ్ బోర్డువారు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ యొక్క ఇతర బ్యాంకులలోను లేక ఏ యితర ట్రెజరీలలోను అకౌంటు లేనందువల్ల డిపాజిట్ పైకమును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, గన్‌ఫౌండ్రి బ్రాంచీలో చెల్లించి పొందిన చలాన్‌ల మాత్రమే అంగీకరించెదరు. ఈ సందర్భమున ఇతర బ్రాంచీలలో చెల్లించిన వాటికి విలువయుండదు.

(2) నిర్ణీత దరఖాస్తుఫారములను పోస్టుద్వారా పొందదలచేవారు, మణియార్డరుద్వారా రు 2-04 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, హైద్రాబాద్ హౌసింగ్ బోర్డుకు పంపుచు, సంబంధించిన దరఖాస్తుదారు పేరు వివరములు మరియు తండ్రి/భర్త పేరు తెలుపుచూ మరియు దరఖాస్తుదారు అడ్రసుగల కవరు 10"×5" పైజు జతపరచి దానిపైన రు. 1-25 న. పై. విలువగల స్టాంపులు అంటించి అట్టివాటిని 30-4-1962 లోపు యీ కార్యాలయమునకు అందునట్లు పంపవలెను. నిర్ణీతతేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు లేక పొరపాట్లుగల వాటిని పరిశీలించబడవు.

(3) దరఖాస్తు ఎవరికయితే అమ్మబడునో అట్టి వారిపేరు, తండ్రి పేరుతో సహా దరఖాస్తుపైన రికార్డుచేసి వుంచబడును. కావున అట్టి దానిని ఇతరులు వుపయోగించకూడదు. అమ్మబడిన ఏ దరఖాస్తు ఫారము వాపసుతీసుకొనుట లేక ఇంతకుముందే దరఖాస్తుతో చేర్చబడిన పేరుకు సంబంధించిన మార్పులు చేయుటకు వీలుపడదు.

(4) దరఖాస్తు ఫారములు వి. పి. పి. ద్వారా పంపించబడవు.

(5) ఆఫీసు నుండి దరఖాస్తుఫారముల కోరదలచేయెడల అట్టివారు ఆఫీసునందు రిక్విజిషన్ ఫారముతో హాజరుకావలెను. అట్టి దానిలో దరఖాస్తుదారుని పేరు తండ్రిపేరు, పెద్ద అక్షరములలో యివ్వవలసియుండును.

(6) కోరబడిన డిపాజిట్ పైకము చెల్లించిన చలాన్ వెంటగల దరఖాస్తులు మరియు కోరబడే యితర వివరములను. 16-5-1962 సా॥ 5-0 గం॥ లోపు యీ కార్యాలయమునకు అందచేయవలెను. తరువాత వచ్చే దరఖాస్తులు నిరాకరించబడును.

(7) దరఖాస్తుదార్లు కేటాయింపునకు, ఒకే ప్రదేశము ఒకే గృహముమించి ఎన్నుకోరకూడదు.

హౌసింగ్ బోర్డు కార్యాలయం,
బషీర్‌బాగ్, హైద్రాబాద్ 1
తేది: 30-3-1962

(సం) ఎ. రాఘవరెడ్డి
చైర్మన్: హౌసింగ్ బోర్డు, హైద్రాబాద్.

క్రమ సంఖ్య	ప్రదేశము	ఇంటి తరగతి	కేటాయింపుకు లభించే అందనా యిరద్దు	ఉజ్జాయింపు ధర	దరఖాస్తువెంట చెల్లించవలసిన పైకం	ఒక నాలుగు గదులగల మొత్తం కలుపుకొని కేటాయింపుకై 20% డిపాజిట్ చెల్లించవలసిన పైకం	80 సంవత్సరములకు చెల్లించవలసిన నెలసరి అంచనా వాయిదా	రిమార్కు
1	2	3	4	5	6	7	8	9
1.	మల్లేపల్లి	4 గదుల సెమ్మెంట్	1	రు. 11,748/-	రు. 400/-	రు. 2,349/-	రు. 69/-	
2.	,,	3 ,, ,, (మొదటి బ్యాచ్)	8	రు. 8,540/-	రు. 300/-	రు. 1,708/-	రు. 51/-	
3.	,,	3 ,, ,,	150	రు. 10,675/-	రు. 300/-	రు. 2.135/-	రు. 63/-	
4	,,	2 ,, ,,	127	రు. 5,338/-	రు. 200/-	రు. 1,068/-	రు. 32/-	
5.	ఖైరతాబాద్	2 ,, ,,	1	రు. 5,338/-	రు. 200/-	రు. 1,068/-	రు. 32/-	
6.	ధూల్‌పేట	2 ,, ,,	17	రు. 5,872/-	రు. 200/-	రు. 1,175/-	రు. 36/-	
7.	బాగ్‌లింగంపల్లి	2 ,, ,,	22	రు. 6,939/-	రు. 200/-	రు. 1,388/-	రు. 42/-	
8.	బజార్ నూరుల్-ఉమ్రా	2 ,, ,,	2	రు. 6,405/-	రు. 200/-	రు. 1,281/-	రు 38/-	
9.	కోట్ల అగ్గర్‌జా	2 ,, ,,	6	రు. 6,405/-	రు. 200/-	రు. 1,281/-	రు. 38/-	
10.	ఈరన్నగుట్ట	2 ,, ,,	1	రు. 5,872/-	రు. 200/-	రు. 1,175/-	రు. 36/-	
11.	గరీబ్‌నగర్ (ప్రకాశంనగర్)	3 ,, ,,	26	రు. 8,540/-	రు. 300/-	రు. 1,708/-	రు. 51/-	
12.	గరీబ్‌నగర్ ,,	2 ,, ,,	96	రు. 5,338/-	రు. 200/-	రు. 1,068/-	రు. 32/-	
13.	,, ,,	సింగిల్ రూమ్ ,,	26	రు. 3,690/-	రు. 100/-	రు. 738/-	రు. 24/-	
14.	పంజాగుట్ట	4 గదులు ,,	3	రు. 12,810/-	రు. 400/-	రు. 2,562/-	రు. 76/-	
15.	,,	3 ,, ,,	12	రు. 9,608/-	రు. 300/-	రు. 1,922/-	రు. 58/-	
16.	పురానిహవేలి	3 ,, ,,	3	రు. 10,675/-	రు. 300/-	రు. 2,135/-	రు. 63/-	

14 వ సంయుక్త వారం
జగపతి పిక్చర్స్:
ఆరాధన
కమల్ హైద్రాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
2 ఆటలు: 6-00, 9-30 గం॥
మరియు లక్ష్మి— వరంగల్
—వాణి రిలీజ్

7-4-62 మ్యాట్నీతో బ్రహ్మాండమైన విడుదల!

తా: జమున, రమణమూర్తి, యస్. వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, రమణారెడ్డి, రాజశ్రీ.
దీపక్ మహల్ హైద్రాబాద్.
రాజేశ్వర్ సికింద్రాబాద్.
శ్రీనివాస్- వరంగల్.
—నవయుగ విడుదల.

ఐచ్ఛిక పరిశీలక సంఘం ప్రతిపాదన
రాష్ట్ర జిల్లాపరిషత్తుల చట్టం సవరణలలో

హైద్రాబాదు, ఏప్రిల్ 2

గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతిని సాధించడానికై నిర్దేశించిన పంచాయతీరాజ్ నిర్వహణకు ఒక ఐచ్ఛిక పరిశీలక సంఘాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా పరిషత్తుల పంచాయతీ సమితులసంఘచేసూచించబడినది. ఈసంఘం చేగ్రామపంచాయతీలనుగమనించుటకు యివ్వడు పంచాయతీ సమితుల కార్యకలాపాలను పర్యవేక్షించుటకు జిల్లాపరిషత్తులకు దత్తంచేయబడ్డఅధికారులులాంటివిసంక్షిప్తమించవ చేయాలని సూచనలో పేర్కొనబడినది. రాష్ట్ర జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితుల చట్టానికి ప్రతిపాదించ సంకల్పించిన సవరణలలోపై సూచన చేయబడినది. (ఎ.ఎన్.ఎస్.)

నేటి నుండి అడ్వాన్సు బుకింగ్ గలదు
5-4-62 ఉగాది విడుదల
రిబెన్ డ్యూబీ ప్రొడక్షన్స్:
ఆషిఖ్

ఉత్తమ దర్శకుడు: హరికిషన్ ముఖర్జీ.
ఉత్తమ సంగీత దర్శకులు: శంకర్ - జైకిషన్.
తా॥ రాజ్‌కపూర్, పద్మిని, నంద, అభి.
బసంత్ హైద్రాబాద్.
ప్యారడైజ్ సికింద్రాబాద్.
గురువారము 5-4-62 నుండి ఆదివారము 8-4-62 ప్రతిరోజు 4 ఆటలు: 12-00, 3-00, 6-15, 9-30.
అడ్వాన్సు బుకింగ్ 10-0 నుండి 12-0 గం॥ మరియు ఆటల సమయములో గలదు.
తీరందాజ్— గుల్బర్గా
అన్నపూర్ణా విడుదల.